A

PROJECT REPORT ON

# WARRIORS IN THE BIBLE

Submitted In Partial Fulfillment of the Requirement for the

Award of the

MASTER OF DIVINITY

IN

MINISTRY

BY

PYDIPALA SIMON PETER

(Register No: KBIIMD19405)

TO

KARUNYA BIBLE INSTITUTE INTERNATIONAL

(Affiliated with IICM, USA/INDIA )

GUDIVADA, KRISHNA DISTRICT, ANDHRA PRADESH

2018 - 2020

CERTIFICATE

This is to certify that dissertation entitled "WARRIORS IN THE BIBLE embodies the original work done by PYDIPALA SIMON PETER (Regd.No: KBIIMD19405) under the Guidance of Dr.Nelapati Samuel (Karunya Gospel Ministries, Gudivada) in the partial fulfillment of the requirement for the award of the MASTER OF DIVINITY in ministry, Karunya Bible stitute Internation Affiliated with IICM, USA/INDIA, Gudivada during the academic year 2018-2020.

Signature of the Student:

Name:  PYDIPALA SIMON PETER

Regd.No. KBIIMD19405

Signature of the Guide :

Name : Rev. Dr. Nelapati Samuel

Designation: Founder and President

Karunya Gospel Ministries

Gudivada.

# ACKNOWLEDGEMENTS

At the outset, I would like to give thanks to God for His Great help and enabling Grace in this project work and also extend my thanks to Karunya Bible institute international. Especially I give thanks to the Director and family who graciously allowed me to study the Master Divinity course in their college. Their encouragement and prayers brought lots of contribution toward the completion of the Degree of Master in Divinity. without their help this project work would be undone. In the long run, I would like to thank my Godly parents for their fervent prayer and financial help toward this project. I greatly acknowledge this work as a great help and guide in my Christian life. I have a great desire and aspiration to know more about the teaching of God's word and to experience in my daily Christian life.

Amen!

PYDIPALA SIMON PETER

# DECLARATION

I here by declare that this dissertation entitled " WARRIORS IN THE BIBLE embodies the original work done by me in partial fulfillment of the requirement for the award of the degree of Master of Divinity in Ministry under the esteemed guidance of Dr. Nelapati Samuel. (Karunya Gospel Ministries, Gudivada) I also declare that this project is the result of my own effort and it has not been submitted to another university or any other institution for the award of any Degree or Diploma.

Place:

Date:

# INDEX

## (విషయ సూచిక)


(1). బైబిల్ నందున్న యుద్ధ వీరులు (రిఫరెన్స్ లతో ).

(2). వీరి జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

(3). వీరి గురించి మంచి మరియు చెడు విషయములు.

(4). వీరి జీవితాల నుండి నేను గ్రహించిన విషయములు.

(5). నన్ను ప్రభావితం చేసిన వ్యక్తి జీవితం.

(6). నేను పోల్చుకోగలిగిన వారి జీవితం.

(7). వీరి జీవిత కాలంలో వీరిని ప్రభావితం చేసిన విషయములు.

(8). వీరి జీవితాల నుండి నేను ఇతరులకు బోధించే విషయములు.

(9). ఈ బైబిల్ స్టడీ నాకు ఉపయోగ పడిన విధానము.

(10). అవగాహన ముగింపు.

**ఆత్మీయ యుద్ధరంగము మరియు విజయము :**

*తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి.' -ఎఫెసి 6:10. మహాశక్తి గల ప్రభువే మన బలము. క్రీస్తే మన బలము. మరణాన్ని గెలిచి తిరిగి లేచిన పునరుత్థాన శక్తియే మనకు బలము. క్రీస్తు బలము మనలో ఉంటేనే గర్జించు సింహము లాంటి సాతానును ఎదిరించగలము. మరణపు ముల్లు పాపము. పాపమును సిలువకు కొట్టివేసి మరణపు ముల్లు నుండి విడుదల ఇచ్చిన బలవంతుడైన క్రీస్తుకు జై. క్రీస్తును కలిగి జీవించటమే మన విజయము. ఆయన విజయమే మన విజయము. ఇకను జీవించునది నేను కాదు క్రీస్తే నా యందు జీవించుచున్నాడు అన్న పౌలు మాటలు మనము కూడా చెప్పాలి. క్రీస్తు మనలో జీవించి ఉంటే విజయము మనతో ఉన్నట్టే. ఎప్పుడైతే లోకము వైపు తిరిగి లోకాశలకు లోనౌతామో అపజయమే. క్రీస్తు వాక్యము మనలో ఉన్నంతసేపు ఆయన మాటల ప్రకారము నడిచినంతసేపు మనము విజయులమే. మన విజయాన్ని మోసపు మాటలతో సాతానుడు దొంగిలిస్తాడు. అపవాదితో మనకు ముచ్చట్లు వద్దేవద్దు. మన మీద అపవాదులు చెప్పే అపవాది సహవాసము మనకెందుకు? ఏదో ఒక పాపము చేయించి మనకు ప్రభువు ఇచ్చిన విజయాన్ని తోసివేయడానికి తద్వారా దేవునికి దూరము చేయటానికి సాతానుడు ఇచ్చే రాయితీలు అన్నిఇన్ని కాదు. జాగ్రత్త! అందుకే దేవుడిచ్చిన సర్వాంగ కవచాన్ని ఎప్పుడూ ధరించే ఉండాలి. ఏలయనగా మనము పోరాడవలసినది శరీరులతో కాదు. శత్రువుతో పోరాడాలి. నీ శక్తి యుక్తి అంతా శత్రువుపైన చూపాలి.*

సాతాను మొట్టమొదటి తంత్రము -మోసము. మనకూ మనకూ మధ్య గొడవలు పెట్టుట. దేవుని బిడ్డలు ఎక్కువమంది ఈ విషయములో మోసపోతున్నారు. తోటివారితో గొడవలు, కొట్లాటలు, ఇంటివారితో, ఇరుగు పొరుగు వారితో గొడవలు, కోర్టు కేసులు. ఇక జీవితమంతా ఈ పోరాటంతోనే తెల్లవారుతుంది. వాడు అబద్ధాలకు జనకుడు గనుక ఏదో ఒక అబద్ధముతో చిక్కులు పెడతాడు. బలహీనపరుస్తాడు. తికమకపెడతాడు. నిరుత్సాహ పరుస్తాడు. వాడు ఒక మంచి స్నేహితుడిలా వ్యవహరించి ఆ ముచ్చట ఈ ముచ్చట చెప్పి ఆదిలో హవ్వను మోసము చేసినట్లు ఇప్పుడు అనేకులను దేవునికి అవిధేయులుగా చేస్తున్నాడు. మన ప్రధాన శత్రువై యుండి మనలను మోసపరచి దేవునికి విరోధిగా చేసి, వాడి పనులకు వాడుకుంటాడు. అపవాది తంత్రము ఎలా ఉంటుందంటే దేవుని పనే చేయిస్తాడు గాని వాడు చెప్పినట్లు చేయమంటాడు. ఈ విషయం దయచేసి అర్థము చేసుకోవాలి. దేవుని పని దేవుడు చెప్పినట్లు చేయాలి. మన ఇష్టమొచ్చినట్లు కాదు. నాకు పాటలు వచ్చు పాడుతాను. నాట్యం వచ్చు చేస్తాను. మాటలు వచ్చు ప్రసంగిస్తాను. ప్రభువు ఏ పని చేస్తే ఆ పనే చేయాలి. కానీ నీ యిష్టమొచ్చిన పని చేస్తే అది ప్రభువు మెచ్చుడు సుమా.

ప్రభువా ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? లక్షలు లక్షలు చందాలివ్వలేదా? మంచి మంచి ఆలయాలు కట్టించలేదా? దానధర్మాలు చేయలేదా? వృద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాలు కట్టించలేదా? ఇంకా ఏవేవో చేయలేదా అని అందురు.

అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదుననెను. ఇవన్ని వారు చేయలేదని కాదు, చేశారు కానీ క్రమంగా కాదు అక్రమంగా చేశారు. అనాదికాల సంకల్పములో దేవునికి ఒక క్రమము ఉంది. అలానే చేయాలి. కానీ మన ఇష్టమొచ్చినట్లు చేస్తే ఆయన గుర్తించడు. ఈ లోకములో మనుషుల గుర్తింపు కాదు, మనుషుల మెప్పుకోలు కాదు మనకు కావలసింది. దేవునికి మహిమ రావాలి. దేవుని గుర్తింపు ఉండాలి. అంటే ఆయన మాటల ప్రకారము ఆయన ఇష్టంగానే మనము సేవ చేయాలి. అప్పుడే మనకు ఆశీర్వాదము ప్రభువుకు మహిమ.

పాప భాగములను ఎంతో ముఖ్యమైనవిగా అవి లేకపోతే బ్రతుకెందుకు అన్నట్లుగా చూయించుట ద్వారా అనేక మంది త్యీజూక ఔళ్లఒఖూళఒ కోసం ఎక్కువ తపన పడుతున్నారు. అసలు సంగతి -క్షణికమైన ఈ భోగాల కోసం పాపాలు చేసి నిత్య జీవము కోల్పోతున్నారు. పెట్టుబడులకు పురికొల్పి దానివల్ల వచ్చే లాభాలే పెద్దగా చేసి చూపిస్తాడు. నష్టాలు ఎంత పెద్దగా ఉన్నా వాటిని చిన్నగా చూపిస్తాడు.

దేవుని కృపను బట్టి మనమంతా యేసయ్య బిడ్డలము. అందుకే ఆయన లోకమంతటిని ప్రేమించాడు. ప్రేమిస్తూనే ఉన్నాడు. నీ స్థితి ఏదైనా, ఎంత పాపివైనా ఎంత బలహీనుడవైనా ఎటువంటి పరిస్థితులైనా సరే చాలిన దేవుడు. మన స్థితిని సరిచేసే దేవుడు. మన పాపాలను తుడిచివేసి మనలను బలపరచగలడు. జ్ఞానమిస్తాడు. ఒంటరివైతే తోడుంటాడు. ధైర్యాన్నిచ్చి కాపాడుతాడు.

లోకం నిన్ను వెలివేసి ఉండవచ్చు. పట్టించుకోకపోవచ్చు. బాధ పెడుతుండవచ్చు. కాని ప్రభువు తోడుగా ఉంటాడు. భద్ర పరుస్తాడు. అయితే సాతాను మోసపు మాటలు చెప్పి తండ్రికి వ్యతిరేకంగా అవిధేయులుగా చేస్తాడు. పాపిని గనుక దేవుడు పట్టించుకోవటం లేదంటాడు. అది పచ్చి మోసం. దేవుడు ఎంత పాపినైనా ఎటువంటి పాపినైనా ప్రేమిస్తాడు. నీవు ఏ రాష్ట్రము వాడివైనా ఏ దేశము వాడివైనా ఏ ఖండమైనా సరే దేవుడు ప్రేమిస్తూనే ఉంటాడు. దేవుడు మన చేయి ఎన్నడు విడువడు. దినమెల్ల నీ రాక కొరకు ఎదురుచూస్తూనే ఉంటాడు. మనలను పడగొట్టటానికి సాతాను ఇంకా ఎన్నో వ్యూహాలు పన్నుతూనే ఉంటాడు. అనవసరమైన విషయాలలో బిజీగా ఉంచుతాడు. బిజీ అంటే కొన్నిసార్లు ఱళజశ ఖశజూళూ ఞ్జఆఖూశ క్యరీ కావచ్చు. లేనిపోని పనులు కల్పించి బిజీగా ఉంచుతాడు. ఉన్నదాని కంటె ఎక్కువ ఖర్చు పెట్టించి అప్పుల పాలు చేస్తాడు. ఈ అప్పులో చాలామంది ఉండవచ్చు. జాగ్రత్త. ఉన్నదానితో తృప్తిగా ఉండటం ఆశీర్వాదము. లేకుంటే అప్పులు వాటిని తీర్చటానికి మళ్లీ అప్పుల ఊబిలో కూరుకుపోయి బయటపడలేని వారెందరో. ఎక్కువ సమయం పనిలో నిమగ్నం చేసి కుటుంబంతో సంతోషంగా ఉండనివ్వడు. తల్లిదండ్రులు భార్యాబిడ్డలు రక్త సంబంధులు కలిసి సంతోషంగా నవ్వుకొని ఎన్నాళ్లయిందో కదా. టీవీలు కంప్యూటర్లతో ప్రేరేపించి దేవుని మాటల మీద ధ్యాస లేకుండా చేస్తాడు. కాఫీ టేబుల్ మీద ఏవేవో పుస్తకాలు నింపి బైబిల్ చదవకుండా చేస్తాడు. త్వరగా గొప్పవారవటానికి స్కీమ్స్ చూపించి వాటి వెంట పడేటట్లు చేస్తాడు. అందమైన మోడల్స్ ఫొటోలు చూపించి బాహ్య సౌందర్యం వైపు చూపు మళ్లిస్తాడు.

అందం మోసకరము సౌందర్యం వ్యర్థము. వాటి వెనుక పడొద్దని బైబిల్ చెప్తోంది. భార్యాభర్తలు కలుసుకొనే సమయం లేనంత పనులు కల్పించి ఇతరుల ఆకర్షణలో పడేటట్లు చేస్తాడు. మంచి మంచి పనులు చేయిస్తూ దేవుని సన్నిధిని, వాక్య ధ్యానాన్ని ప్రార్థనా సమయాన్ని లేకుండా చేసి చివరకు దేవునికి దూరపరుస్తాడు. ఈ విషయములో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలి. చాలామంది మంచి పనులలో తలమునకలై దేవునికి దూరం అవుతారు. సాతాను ఎంత మోసగాడంటే అసలు యుద్ధానికి రానివ్వకుండా మోసాలతో బైటబైటనే ఉంచుతోంది. సర్వాంగ కవచము ధరించుకొని సాతాను మోసంలో పడి ఎక్కడో ఒకచోట కూర్చుంటే ఉపయోగము లేదు. నిలువబడాలి. వాక్య ఖడ్గమును చేతబట్టుకోవాలి. శత్రువుతో యుద్ధం చేయాలి. సొంత వారితో కాదని జ్ఞాపకము చేసుకోవాలి. ఆత్మఖడ్గము ధరించుకొని ఆత్మ వలన ప్రతి సమయమునందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి. సైనికుడు మెలకువగా లేకపోతే శత్రువు మీద పడి చంపేస్తాడు. ప్రార్థనలేని జీవితము ఓడిపోయిన జీవితమే.

యేసుక్రీస్తు ప్రాణమిచ్చి తెచ్చిన గెలుపును చులకనగా పోగొట్టుకొనకూడదు. క్రీస్తునందున్న వారందరు విజయులే. క్రీస్తు నందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు. నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనము నందు కూర్చుండి యున్న ప్రకారము జయించు వానిని నాతో కూడ నా సింహాసనము నందు కూర్చుండనిత్తును. -ప్రకటన 3:21.

## 1. బైబిల్ నందున్న యుద్ధ వీరులు - రిఫరెన్స్ లతో.

*1.దావీదు (1సమూయేలు 16:1-13)*

*2.అబ్రాహాము (ఆది 14:1-12)*

*3.ఒత్నీయేలు (న్యాయాధి 3:7-11)*

*4.ఏహూదు, షంగరు (న్యాయాధి 3:12 – 30)*

*5.దెబోరా, బారాకు (న్యాయాధి 4:1 – 5:31)*

*6.గిద్యోను (న్యాయాధి 6:1 – 8:32)*

*7.తోలా, యాయీరు (న్యాయాధి 8:33 – 10:5)*

*8.యెఫ్తా, 9. ఇబ్సాను, 10. ఏలోను, 11.అబ్దోను (న్యాయాధి 10:6 – 12:15)*

*12.సమ్సోను (న్యాయాధి 13:1 – 16:31). పరిశుద్ధ గ్రంథ మందు పేర్లు ప్రస్తావించబడని, యుద్ధమునందు నైపుణ్యాత కలిగిన అనేక మంది యోధులు ఉన్నారు. ప్రసిద్ధి చెందిన కొద్ది మంది పేర్లు ఇక్కడ ప్రస్తావించడం జరిగింది.*

## 2. యుద్ధ వీరుల జీవిత వివరణ బైబిల్ నందు ప్రస్తావించుటలో దేవుని ఉద్దేశ్యం.

***యుద్ధవీరుల జీవితములు మనకు ఆధ్యాత్మిక యుద్ధరంగమున జ్ఞాపకం చేస్తున్నాయి. క్రొత్తనిబంధన క్రైస్తవులుగా ఆత్మీయ యుద్ధరంగంలో మనము ఏవిధంగా జీవించాలో తెలియజేస్తున్నాయి. అందువలన పాతనిబంధనలోని యుద్ధవీరుల జీవితాలను దేవుడు బైబిల్ నందు ప్రస్తావించాడు. వారి జీవిత వివరణ వ్రాయించాడు.***

*ఆత్మీయ పోరాటానికి వచ్చేసరికి రెండు ప్రాధమిక తప్పులు ఉండెను- అధిక ఉద్ఘాటన మరియు అల్ప ఉద్ఘాటన. కొందరు ప్రతి పాపము, ప్రతి సంఘర్షణ, మరియు ప్రతి సమస్యను అపవిత్రాత్మ అని నిందించి అది వెళ్లగొట్ట వలసిన అవసరముందని అందురు. ఇతరులు ఆ ఆత్మీయ పరిధిని మరియు ఆత్మీయ శక్తులకు విరోధముగా మన పోరాటం అని బైబిలు మనకు చెప్పుచున్న వాస్తవమును పూర్తిగా నిర్లక్ష్యం చేయుదురు.*

*విజయవంతమైన ఆత్మీయ యుద్ధమునకు తాళం బైబిలు సమతుల్యతను కనుగొనడం. యేసు కొన్నిసార్లు ప్రజలనుండి దయ్యములను వెళ్ళగొట్టె; ఇతర సమయాల్లో ఆయన ప్రజలను అపవిత్రాత్మ గూర్చి ప్రస్తావించకుండానే స్వస్థపరచెను. అపొస్తలుడైన పౌలు క్రైస్తవులను వారిలోనున్న పాపముపై యుద్ధము ప్రకటించమని సూచిస్తూ (రోమా. 6) మరియు అపవాది తంత్రములను ఎదిరించమని వారించుచుండెను (ఎఫెసీ. 6:10-18).*

ఎఫెసీ. 6:10-12 చెప్పును, "తుదకు ప్రభువుయొక్క మహా శక్తినిబట్టి ఆయనయందు బలవంతులైయుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగకవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోకనాథులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. " ఈ వాక్యములు కొన్ని క్లిష్టమైన నిజాలను బోధించును. మనము కేవలం ప్రభు యొక్క శక్తిచే బలముగా నిలబడగలము, దేవుని సైన్యము మనలను భద్రపరచును, మరియు మన యుద్ధము చివరిగా లోకములోనున్న కీడు యొక్క ఆత్మీయ శక్తులకు విరోధముగా ఉండును. ఎఫెసీ. 6:13-18 దేవుడు మనకిచ్చే ఆత్మీయ యుద్ధోపకరణముల గూర్చి వివరణ. మనము సత్యమనే దట్టిచే స్థిరముగా నిలబడి, నీతియనే మైమరువు, సమాధాన సువార్తను, విశ్వాసమనే డాలు, రక్షనయను శిరస్త్రాణమును, వాక్యమను ఖడ్గమును, మరియు ఆత్మలో ప్రార్థించుట. ఈ ఆత్మీయ యుద్ధోపకరణ భాగములు ఆత్మీయ పోరాటంలో దేనికి ప్రాతినిధ్యం వహించును? మనము సత్యమును తెలుసుకొని, సత్యమును నమ్మి, మరియు సత్యమును మాటలాడవలెను. క్రీస్తు మన కొరకు అర్పింపబడిన కారణంగా మనము నీతిమంతులుగ ప్రకటింపబడ్డామనే వాస్తవములో మనము విశ్రాంతి పొందాలి. ఎంత అడ్డగింపును ఎదుర్కొన్నా మనము సువార్తను ప్రకటించాలి. మనము విశ్వాసములో బలహీనులము కాక, ఎంత బలముగా దాడిచేయబడినప్పటికీ దేవుని వాగ్దానములను నమ్ముచూనే ఉండాలి.

మన అంతిమ బలం మన రక్షణను బట్టి మనకున్న నిర్ధారణ, యే ఆత్మీయ శక్తి తీసివేయలేని నిర్ధారణ. మనము ఎదుర్కొనే ఆయుధము మన స్వంత భావాలు మరియు ఆలోచనలు కాదు కాని దేవుని వాక్యము. మరియు మనము శక్తితో మరియు పరిశుద్ధాత్మ చిత్తములో ప్రార్థించవలెను. యేసు మనకు ఆత్మీయ పోరాటంలో శోధన జయించుటకు అంతిమ ఉదాహరణ. అరణ్యములో సాతానుచే ప్రత్యక్షముగా దాడిచేయబడి ఆయన శోధింపబడినప్పుడు యేసు ఎలా ఎదుర్కొన్నాడో గమనించండి (మత్తయి 4:1-11). ప్రతి శోధన "ఇలాగు వ్రాయబడెను" అనే పదాలతో యుద్ధము. జీవించియున్న దేవుని వాక్యం సాతాను శోధనలను ఎదిరించుటకు చాలా శక్తివంతమైన ఆయుధము. "నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను" (కీర్తనలు 119:11). ఆత్మీయ పోరాటానికి జాగ్రత్తగా ఒక మాట క్రమములో ఉంది. లేఖనములలో ఎక్కడా మనకు దురాత్మలను వెళ్ళగొట్టమని లేక వాటితో మాటలడుమని సూచింపబడలేదు. మన ముందు నుండి దురాత్మలు పారిపోవుటకు యేసు నామము మాయచేసి మైమరపించేది కాదు. వారికివ్వబడని అధికారమును ప్రజలు బాధ్యతవహిస్తే ఏమి జరుగునో దానికి స్కెవ ఏడుగురు కుమారులు ఒక ఉదాహరణ (అపొ. 19:13-16). ప్రధాన దూతయైన మిఖాయేలు కూడా తన స్వశక్తితో సాతానును గద్దించక, "ప్రభువు నిన్ను గద్దించును గాక!" అనెను (యూదా 1:9).

మనము అపవాదితో మాట్లాడుట ప్రారంభించినప్పుడు, అవ్వ వలే దారితప్పింపబడే ప్రమాదంలో పడతాము (ఆదికాండము 3:1-7). మన దృష్టి దేవునిపైనే గాని దురాత్మలపై కాదు; మనము వాటితోకాదు కాని, ఆయనతో మాట్లాడుదము. ఆత్మీయ పోరాటంలో విజయమునకు మూలాలు ఏమిటి? మనము మన స్వశక్తిపై కాకుండా దేవుని శక్తిపై ఆనుకొందుము. మనము మొత్తము దేవుని కవచములను ధరించుకొందము. లేఖనము యొక్క శక్తిపై ఆధారపడి- దేవుని వాక్యము ఆత్మ ఖడ్గము. మనము మన విన్నపములను చేయుచూ, ఎడతెగక మరియు పరిశుద్ధతలో ప్రార్థించుదము. మనము స్థిరముగా నిలువబడి (ఎఫెసీ. 6:13-14); మనము దేవునికి లోబడి; మనము అపవాది తంత్రములను ఎదిరించి(యాకోబు 4:7), సైన్యములకు అధిపతియగు యెహోవా మనకు రక్షకుడని తెలిసికొందము. "ఆయనే నా ఆశ్రయదుర్గము ఆయనే నా రక్షణకర్త ఎత్తయిన నా కోట ఆయనే, నేను అంతగా కదిలింపబడను (కీర్తనలు 62:2).నిజమైన ఆత్మీయతను సాధించే మార్గమేమంటే, దేవునికి ఆయన వాక్యమైన బైబిలుకు పూర్తిగా బద్ధుడవైయుండుటకు నిర్ణయించుకోవడమే. దేవుని యందు విశ్వాసముంచడం, ఆయనకు పట్టుదలతో ప్రార్థించడం మన జీవితాలకు అర్థాన్నివ్వగలదు. ఆ తర్వాత, మానవ బాంధవ్యాలు విడిపోయినప్పటికీ కూడ, మనం ఒంటరివాళ్లం కాదు, ఒంటరితనంతో శిక్షించబడం. ఫ్రాంకిల్ చెప్పినట్లుగా, అర్థవంతమైన బాధ సహింపదగినది, ఆనందానికి కూడ అది మూలమే.

## 3.యుద్ధవీరుల జీవితముల నుండి గ్రహించిన విషయాలు.

***యుద్ధ వీరుడైన దావీదు జీవితం నుండి గ్రహించిన విషయాలు.1సమూయేలు 16:1-13.***

*ఏలా లోయలో ఫిలిష్తీయులతో భీకరయుద్ధం జరుగుతుంటే, ఇశ్రాయేలీయుల సైనికులైన తన ముగ్గురు అన్నల క్షేమ సమాచారం తెలుసుకోవడానికి దావీదు యుద్ధభూమికి వెళ్ళాడు. అక్కడ ఫిలిస్తీయుడైన గొల్యాతు అనే మహాబలుడు తన కండలు ప్రదర్శిస్తూ, ధైర్యముంటే వచ్చి తనతో తలపడమంటూ సవాలు చెయ్యడం, ఇశ్రాయేలీయులంతా అతనికి జడిసి గుడారాల్లో దాక్కోవడం దావీదు చూశాడు. గొల్యాతు రూపంలో 'భయం' రాజ్యమేలుతున్న యుద్ధభూమిలో, విశ్వాసులుగా నిర్భయంగా జీవించాల్సిన, రోషంతో యుద్ధం గెలవాల్సిన ఇశ్రాయేలీయులు తమ విజయం పైన, ప్రాణాలపైన ఆశలొదిలేశారు, దేవుణ్ణి కూడా వదిలేశారు, వాళ్ళ రాజైన సౌలయితే, అంతా వదిలేసి గడగడలాడుతూ కూర్చున్నాడు.*

*ఆ స్థితిలో దావీదు గొల్యాతుతో తాను యుద్ధం చేస్తానన్నాడు. బక్కగా, పీలగా, ఇంకా లేత ప్రాయంలో ఉన్న దావీదు ఏ విధంగానూ గొల్యాతుకు సమఉజ్జీ కాదనుకున్నారంతా. అయితే తనతో దేవుడున్నాడన్న కొండంత విశ్వాసంతో, దావీదు అందరి అంచనాలను ముఖ్యంగా శత్రువుల అంచనాలను తలకిందులు చేస్తూ, వడిశెల రాయితో గొల్యాతును మట్టికరిపించి అతని కత్తితోనే అతని శిరచ్ఛేదనం చేశాడు, దేవుని ప్రజలకు గొప్పవిజయాన్ని అనూహ్యంగా సాధించి పెట్టాడు.*

దేవుడెంత శక్తిమంతుడో, గొప్పవాడో ఇశ్రాయేలీయులందరికీ తమ పూర్వీకులు చెప్పిన విషయాల ద్వారా తెలిసినా, దేవుని బాహుబలం తమను కూడా నాటి యుద్ధంలో గెలిపిస్తుందన్న 'ఆచరణాత్మక విశ్వాసం'లోకి వారు ఎదగలేకపోయారు. అయితే దేవుడు తనతో ఉండగా శత్రువుల బలం, మారణాయుధాలు, వీటన్నింటికీ అతీతమైన విజయం తన సొంతమని నమ్మిన 'ఆచరణాత్మకవిశ్వాసం'తో దావీదు యుద్ధాన్ని గెలిపించాడు.

నేలలో పడ్డ ఒక 'ఆవగింజ' అతి చిన్నదే అయినా, కొన్ని రోజుల్లోనే మట్టిపెళ్ళల్ని, రాతి కుప్పల్ని పెకిలించుకొని పైకొచ్చి వృక్షంగా ఎదుగుతుంది. ప్రతి విశ్వాసిలో కూడా దేవుడు నిక్షిప్తం చేసిన కార్యసాధక మహాశక్తి ఇది. ఆవగింజలోని ఈ శక్తి దేవుడిచ్చే తేమ, సూర్యరశ్మితో వృక్షరూపం దాల్చినట్టే, దేవుని సహవాసం, ప్రేమ, సాయం తోడైన మన విశ్వాసంతో మహాద్భుతాలు జరుగుతాయన్నది బైబిల్ చెప్పే గొప్ప సత్యం. మారణాయుధాలతో, కండబలంతో కాక, దేవుని పట్ల గల అచంచల విశ్వాసమనే మహాయుధంతోనే వాటిపై విజయం సాధించగలమన్నది ఈ దావీదు ఉదంతం తెలిపే వెల లేని ఆత్మీయ పాఠం. "యుద్ధము యెహోవాదే". దావీదు ముందుకు వెళ్తున్నాడు. అతన్ని నెడుతూ సైనికులు వెనక్కి పరుగులు తీస్తున్నారు. యుద్ధ భూమి నుండి పరుగులు తీస్తున్నప్పుడు వాళ్ల కళ్లల్లో భయం ఉంది. వాళ్లెందుకు అంత భయపడుతున్నారు. దావీదుకు వాళ్లు భయంతో అంటున్న ఒక మాట మళ్లీమళ్లీ వినబడుతుంది. అది ఒకతని పేరు. అతను భీకరంగా ఆ లోయలో వాళ్లకు ఎదురుగా నిలబడి ఉన్నాడు.

అంత పెద్ద మనిషిని దావీదు బహుశా ఎప్పుడూ చూసి ఉండడు. అతనే గొల్యాతు! సైనికులు ఎందుకు అంత భయపడుతున్నారో దావీదుకు అర్థమైంది. గొల్యాతు చాలా పెద్దగా కొండలా ఉన్నాడు. ఆయన వేసుకున్న పెద్ద కవచం తీసేసినా అతను ఇద్దరు మనుషుల బరువు ఉంటాడు. ఆయన దగ్గర చాలా ఆయుధాలు ఉన్నాయి, చాలా బలంగా ఉన్నాడు, బాగా అనుభవం ఉన్న యుద్ధశూరుడు. ఆయన అరుస్తూ రెచ్చగొడుతున్నాడు. ఇశ్రాయేలు రాజైన సౌలుని, అతని సైన్యాన్ని వెక్కిరిస్తూ గొల్యాతు అన్న మాటలు, ఆ కొండల్లో ప్రతిధ్వనించడం ఊహించుకోండి. ఒక్క దెబ్బతో ఆ యుద్ధాన్ని తేల్చేయాలని, తనతో పోరాడడానికి ఎవరినైనా ముందుకు రమ్మని గొల్యాతు సవాలు చేస్తున్నాడు.—1 సమూయేలు 17:4-10. ఇశ్రాయేలీయులు వణికిపోతున్నారు. రాజైన సౌలు కూడా భయపడిపోతున్నాడు. దాదాపు నెల నుండి పరిస్థితి ఇలానే ఉందని దావీదు తెలుసుకున్నాడు. ఫిలిష్తీయుల, ఇశ్రాయేలీయుల రెండు సైన్యాలు, ఎటూ కదలకుండా ఆగిపోయాయి. ఎన్నో రోజులుగా గొల్యాతు ఎగతాళి చేస్తూనే ఉన్నాడు. దావీదుకు చాలా బాధేసింది. ఇశ్రాయేలు రాజు, అతని సైనికులు, దావీదు ముగ్గురు అన్నలు భయంతో వెనక్కి తగ్గడం ఎంత అవమానం. దావీదు దృష్టిలో ఈ అన్యుడైన గొల్యాతు ఇశ్రాయేలు సైన్యాన్ని అవమానించడమే కాదు, ఇశ్రాయేలు దేవుడైన యెహోవాను అవమానిస్తున్నాడు. అయినా ఈ చిన్న కుర్రాడు దావీదు, ఈ విషయంలో ఏమి చేయగలడు? దావీదుకున్న విశ్వాసం నుండి నేడు మనం ఏమి నేర్చుకోవచ్చు?—1 సమూయేలు 17:11-14.

నేను కోరుకొన్నవాడు ఇతనే, ఇతనిని అభిషేకించుము. మనం ఇప్పుడు కొన్ని నెలలు వెనక్కి వెళ్దాం. సాయంత్రం కావొస్తుంది. ఎక్కడో బేత్లెహేము పర్వత ప్రాంతంలో దావీదు తన తండ్రి గొర్రెల్ని కాస్తున్నాడు. అతను అందమైన కుర్రవాడు, ఎర్రగా ఉంటాడు, 19 సంవత్సరాల లోపే ఉంటాడు. అతని కళ్లు చాలా అందంగా ఉన్నాయి. ఆ కళ్లల్లో చురుకుదనం కనిపిస్తుంది. ప్రశాంత వేళల్లో ఆయన సంగీతం వాయిస్తూ సమయం గడిపేవాడు. దేవుని సృష్టిలో అందాన్ని చూస్తూ ఎన్నో గంటలు తన సంగీత వాయిద్యాన్ని వాయిస్తూ మెల్లమెల్లగా ఆ కళను పెంచుకున్నాడు. కానీ ఒకరోజు సాయంత్రం వాళ్ల నాన్న అతనిని చూడాలని వెంటనే పిలిపించాడు.—1 సమూయేలు 16:12. అక్కడకు వచ్చాక తన తండ్రి యెష్షయి ఒక వృద్ధుడితో మాట్లాడడం దావీదు చూశాడు. ఆ వృద్ధుడు నమ్మకమైన ప్రవక్త సమూయేలు. యెష్షయి కొడుకుల్లో ఒకరిని ఇశ్రాయేలుకు రెండవ రాజుగా అభిషేకించడానికి యెహోవా అతనిని పంపించాడు. దావీదు ఏడుగురు అన్నల్ని సమూయేలు చూశాడు, కానీ వాళ్లలో ఎవరిని ఎన్నుకోలేదని యెహోవా సమూయేలుతో చెప్పాడు. దావీదు రాగానే యెహోవా సమూయేలుతో, “నేను కోరుకొన్నవాడు ఇతడే, నీవు లేచి వానిని అభిషేకించుమని” చెప్పాడు. దావీదు అన్నల ముందు సమూయేలు ప్రత్యేకమైన నూనెతో నిండిన తైలపు కొమ్మును తెరిచి, కొంచెం నూనెను దావీదు తల మీద పోశాడు. అలా అభిషేకించినప్పటి నుండి దావీదు జీవితం ముందులా లేదు. బైబిల్లో ఇలా ఉంది: “నాటనుండి యెహోవా ఆత్మ దావీదుమీదికి బలముగా వచ్చెను.”—1 సమూయేలు 16:1, 5-11, 13.

క్రూరమృగాల్ని చంపిన ఘనతను దావీదు వినయంగా యెహోవాకే ఇచ్చాడు. దావీదు, రాజు అవ్వాలనే కోరికల్ని పెంచుకున్నాడా? లేదు, యెహోవా ఆత్మ ఆ బాధ్యతలు చేపట్టడానికి నడిపించే వరకు ఎదురు చూస్తూ దావీదు సంతృప్తిగా ఉన్నాడు. ఈలోపు తక్కువ పనే అయినా గొర్రెల్ని కాసుకుంటూ ఉన్నాడు. ఆ పనిని పట్టుదలతో, ధైర్యంగా చేశాడు. అతని తండ్రి మందలకు రెండుసార్లు ముప్పు వచ్చింది, ఒకసారి సింహం, ఒకసారి ఎలుగుబంటి నుండి. దావీదు దూరంగా ఉండి వాటిని తరిమేయడానికి ప్రయత్నించలేదు కానీ తండ్రి గొర్రెలను కాపాడాలని వెంటనే ఆ జంతువుతో పోరాడడానికి ముందుకెళ్లాడు. ఆ రెండుసార్లు ఒక్కడే పోరాడి ఆ క్రూర జంతువుల్ని చంపేశాడు.—1 సమూయేలు 17:34-36; యెషయా 31:4. సమయం వచ్చినప్పుడు దావీదును మళ్లీ పిలిపించారు. ఈసారి అతనికున్న పేరు రాజైన సౌలు వరకు వెళ్లింది. సౌలు బలంగల యోధుడైనా యెహోవా ఉపదేశానికి ఎదురు తిరగడం వల్ల ఆయన ఆమోదాన్ని పోగొట్టుకున్నాడు. యెహోవా సౌలు నుండి తన ఆత్మను వెనక్కు తీసుకున్నాడు కాబట్టి ఆయనలో చెడు బాగా పెరిగిపోయింది. ఆయనలో విపరీతమైన కోపం, అనుమానం, దౌర్జన్యం కనబడేవి. వాటినుండి బయటకు తెచ్చి, ఆయనకు ఉపశమనం ఇవ్వగలిగింది ఒక సంగీతం మాత్రమే. సంగీతకారునిగా, వీరుడిగా దావీదుకున్న పేరు సౌలు మనుషులకు తెలిసింది. కాబట్టి దావీదును పిలిపించారు. కొంతకాలంలోనే దావీదు సౌలు ఆస్థానంలో ఉన్న సంగీతకారుల్లో, ఆయుధాలు మోసే వాళ్లలో ఒకడయ్యాడు.—1 సమూయేలు 15:26-29; 16:14-23.

## 4.యుద్ధవీరుల జీవితముల నుండి ఇతరులకు బోధించే విషయాలు.

***దావీదు జీవితం నుండి ఇతరులకు బోధించే విషయాలు. 1సమూయేలు 16:1-13.***

*యవనస్థులు దావీదు విశ్వాసాన్ని చూసి ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన తన ఖాళీ సమయాన్ని యెహోవాకు దగ్గర చేసే పనుల్లో ఉపయోగించాడని గమనించండి. అంతేకాకుండా సమయం తీసుకుని కొన్ని ఉపయోగపడే పనులు నేర్చుకున్నాడు. వాటివల్ల ఆయనకు జీవనోపాధి సులువైంది. అన్ని విషయాల్లో ఆయన దేవుని ఆత్మ ఇస్తున్న నిర్దేశానికి అనుగుణంగా ఉన్నాడు. వీటి నుండి మనమంతా ఎన్నో మంచి పాఠాలు నేర్చుకోవచ్చు.—ప్రసంగి 12:1. సౌలుకు సేవ చేస్తూనే దావీదు మధ్యమధ్యలో ఇంటికి వెళ్లి కొన్ని రోజులు గొర్రెల్ని కాసుకుంటూ ఉండేవాడు. ఆ సమయంలో యెష్షయి, సౌలు సైన్యంలో పని చేస్తున్న తన ముగ్గురు కొడుకుల్ని చూసి రమ్మని చిన్న కొడుకైన దావీదుకు చెప్తాడు. ఆ మాటకు లోబడి దావీదు, తన అన్నలకు ఆహారం తీసుకుని, ఏలా అనే లోయకు బయలుదేరుతాడు. ముందు చూసినట్లు దావీదు అక్కడికి చేరుకోగానే ఆ రెండు సైన్యాలు కొండల్లో ఎటూ కదలని పరిస్థితిలో ఉండడాన్ని గమనిస్తాడు. అది అతనికి బాధ కలిగిస్తుంది. ఆ విశాలమైన లోయ అడుగున రెండు సైన్యాలు ఎదురెదురుగా ఉన్నాయి. 1సమూయేలు 17:1-3, 15-19. దావీదు ఆ పరిస్థితిని సహించలేకపోయాడు.*

జీవముగల యెహోవా దేవుని సైన్యం ఒక మామూలు మనిషిని, అందులోనూ అన్యుడిని చూసి పారిపోవడం ఏంటి? గొల్యాతు బెదిరింపులు, ఎగతాళి యెహోవానే అవమానిస్తున్నట్లు దావీదుకు అనిపించింది. కాబట్టి వెంటనే అక్కడున్న సైనికులతో గొల్యాతును ఓడించడం గురించి మాట్లాడాడు. కాసేపటికి ఆ విషయం దావీదు పెద్ద అన్న ఏలీయాబుకు తెలిసింది. అతను దావీదును కఠినంగా గద్దించి, ఊరికే యుద్ధం చూడడానికి వచ్చాడని తప్పుగా నిందిస్తాడు. కానీ దావీదు, "నేనేమి చేసితిని? మాట మాత్రము పలికితినని" అని జవాబిస్తాడు. అయినా దావీదు గొల్యాతును ఓడించడం గురించి ధైర్యంగా మాట్లాడుతూనే ఉంటాడు. చివరికి ఆ మాటలు సౌలుకు తెలుస్తాయి. అది విని రాజు దావీదును తన దగ్గరకు పిలిపిస్తాడు.—1 సమూయేలు 17:23-31.

దావీదు గొల్యాతు గురించి రాజుతో "ఈ ఫిలిష్తీయునిబట్టి యెవరి మనస్సును క్రుంగ నిమిత్తము లేదు" అని ధైర్యంగా చెప్పాడు. సౌలుకు అతని మనుషులకు గొల్యాతును చూసి నిజంగానే గుండె జారిపోయింది. అందరూ చేసే తప్పే వాళ్లూ చేశారు. వాళ్లని గొల్యాతుతో పోల్చుకున్నారు. వాళ్లు అతనికి సగానికి లేదా గుండెల వరకు వచ్చారు. అంత పెద్ద ధీరుడు వాళ్లను ఒక్క దెబ్బతో ఓడించగలడని భయపడ్డారు. కానీ దావీదు అలా అనుకోలేదు. ఆయన ఆ సమస్యను వేరే విధంగా చూశాడని ముందుముందు చూస్తాం. అందుకే దావీదు గొల్యాతుతో ఒంటరిగా పోరాడడానికి ముందుకు వచ్చాడు.—1 సమూయేలు 17:32.

అప్పుడు సౌలు, “ఈ ఫిలిష్తీయుని ఎదుర్కొని వానితో పోట్లాడుటకు నీకు బలము చాలదు; నీవు బాలుడవు, వాడు బాల్యమునుండి యుద్ధాభ్యాసము చేసినవాడని దావీదుతో అనెను.” నిజంగానే దావీదు బాలుడా? కాదు, కానీ సైన్యంలో చేరే వయసు అతనికి లేదు, చూడడానికి ఇంకా చిన్న కుర్రాడిలా ఉన్నాడు. అయితే దావీదు అప్పటికే ధైర్యవంతుడైన యోధుడిగా పేరు తెచ్చుకున్నాడు, అతని వయసు 19 సంవత్సరాలలోపే ఉంటుంది.—1 సమూయేలు 16:18; 17:33.

సింహంతో, ఎలుగుబంటితో పోరాడిన సంగతి గుర్తుచేసి దావీదు సౌలుకు భరోసా ఇస్తాడు. దావీదు గొప్పలు చెప్పుకుంటున్నాడా? లేదు. ఆ పోరాటాలు ఎలా గెల్చాడో దావీదుకు తెలుసు, అతను ఇలా అన్నాడు, “సింహముయొక్క బలమునుండియు, ఎలుగుబంటియొక్క బలమునుండియు నన్ను రక్షించిన యెహోవా ఈ ఫిలిష్తీయుని చేతిలోనుండికూడను నన్ను విడిపించును.” సౌలుకు నమ్మకం కలిగి, “పొమ్ము; యెహోవా నీకు తోడుగానుండును గాక” అని అంటాడు.—1 సమూయేలు 17:37.

దావీదు లాంటి విశ్వాసం మీరూ చూపించాలని అనుకుంటున్నారా? అయితే గమనించండి, దావీదుకు విశ్వాసం ఒక ఊహ లేదా గుడ్డి నమ్మకాన్ని బట్టి రాలేదు. ఆ విశ్వాసం ఆయనకున్న జ్ఞానం, అనుభవం బట్టి వచ్చింది. యెహోవా ప్రేమతో రక్షిస్తాడని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని దావీదుకు తెలుసు. మనం కూడా అలాంటి విశ్వాసాన్ని పెంచుకోవాలంటే బైబిల్లో ఉన్న దేవుని గురించి నేర్చుకుంటూ ఉండాలి.

మనం నేర్చుకున్నవాటి ప్రకారం జీవిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అవి మన విశ్వాసాన్ని బలపరుస్తాయి.—హెబ్రీయులు 11:1.

“యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును”

సౌలు దావీదుకు తన కవచాన్ని వేయాలనుకుంటాడు. అది గొల్యాతు కవచంలా రాగితో చేసింది. ఆ కవచానికి పొలుసులతో ఉన్న పెద్ద చొక్కా ఉంటుంది. దాన్ని వేసుకుని కదలడానికి ప్రయత్నించినప్పుడు దావీదుకు చాలా ఇబ్బందిగా అనిపించింది, మోయడం కష్టమైంది. దానివల్ల అతనికి పెద్ద ఉపయోగం ఉండదు. అతను సైనికుడిగా శిక్షణ పొందలేదు కాబట్టి, యుద్ధ కవచం అతనికి అలవాటు లేదు. అందులోనూ రాజైన సౌలు ఇశ్రాయేలీయులందరిలో పొడవైన వాడు కాబట్టి అతని కవచం ధరించడం ఇంకా కష్టం. (1 సమూయేలు 9:2) అందుకే దావీదు దాన్ని తీసేసి, మందని కాపాడే గొర్రెల కాపరులు వేసుకునే దుస్తులనే వేసుకున్నాడు.—1 సమూయేలు 17:38-40.

దావీదు చేతి కర్రను, భుజం మీద సంచిని, వడిసెలను తీసుకెళ్తాడు. వడిసె చాలా చిన్నదే అయినా చాలా శక్తివంతమైన ఆయుధం. దానికి తోలుతో చేసిన రెండు పొడవైన తాళ్లు, తాళ్లను కలుపుతూ మధ్యలో ఒక చిన్న సంచి లాంటిది ఉంటుంది. ఇది గొర్రెల కాపరులకు చాలా ఉపయోగపడుతుంది. ఒక రాయిని తీసుకుని ఆ సంచి లాంటి దాంట్లో పెట్టి, రెండు తాళ్లను పట్టుకుని గిర్రున తిప్పి, అలా వేగంగా తిరుగుతున్నప్పుడు గురి చూసి తాడును వదిలితే ఆ రాయి గురి వైపు వెళ్లి తగులుతుంది.

ఆ రాయి దేనికి తగిలితే దానికి చావు దెబ్బే. అంత ప్రమాదకరం కాబట్టే కొన్నిసార్లు యుద్ధాల్లో వడిసెలతో పోరాడే విభాగాలు ఉంటాయి.

అలాంటి ఆయుధంతో దావీదు తన శత్రువుని ఎదుర్కోడానికి బయలుదేరుతాడు. నది మధ్యలో ఐదు చిన్న నున్నని రాళ్లు ఏరుకుంటూ క్రిందికి వంగినప్పుడు భక్తితో దావీదు దేవునికి చేసిన ప్రార్థనలు ఊహించుకోండి. తర్వాత ఆయన నడుచుకుంటూ కాదు, పరిగెత్తుతూ యుద్ధ భూమిలోకి వెళ్తాడు. గొల్యాతు శత్రువుని చూడగానే ఏమనుకున్నాడు? "అతడు బాలుడై యెఱ్ఱటివాడును రూపసియునై యుండుట చూచి అతని తృణీకరించెను." గొల్యాతు గట్టిగా, "కఱ్ఱ తీసికొని నీవు నా మీదికి వచ్చుచున్నావే, నేను కుక్కనా?" అని అరుస్తాడు. బహుశా అతను దావీదు కర్రనే చూశాడు కానీ వడిసెలని చూడలేదు. ఆయన ఫిలిష్తీయుల దేవుళ్ల పేరిట దావీదుకు శాపనార్థాలు పెడతాడు. తనకు సమానం కాని దావీదు లాంటి శత్రువుని చంపి ఆకాశ పక్షులకి అడవిలో జంతువులకి ఆహారంగా వేస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు.—1 సమూయేలు 17:41-44.

దానికి దావీదు ఇచ్చిన జవాబు ఈ రోజు వరకు విశ్వాసానికి గొప్ప నిదర్శనంగా ఉంది. ఆ కుర్రవాడు గొల్యాతుతో, "నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి వచ్చుచున్నాను" అనడం ఊహించుకోండి. మనుషుల శక్తి, వాళ్ల ఆయుధ బలం కొంతవరకే అని దావీదుకు తెలుసు.

గొల్యాతు యెహోవా దేవునికి గౌరవం చూపించలేదు కాబట్టి యెహోవాయే అతనికి బదులిస్తాడు. అందుకే దావీదు ఇలా అన్నాడు, “యుద్ధము యెహోవాదే.”—1 సమూయేలు 17:45-47. గొల్యాతు భారీ శరీరం, అతని ఆయుధాలు దావీదు కళ్లకు కనిపించక కాదు కానీ, వాటికి అతను భయపడలేదు. సౌలు, అతని సైన్యం చేసిన తప్పును దావీదు చేయలేదు. దావీదు తనని గొల్యాతుతో పోల్చుకోలేదు. కానీ గొల్యాతును యెహోవా దేవునితో పోల్చి చూశాడు. తొమ్మిదిన్నర అడుగులు (2.9 మీటర్ల) ఎత్తున్న గొల్యాతు అందరికన్నా ఎత్తుగా ఉన్నా, విశ్వానికి అధిపతియైన యెహోవాతో పోలిస్తే ఎంతమాత్రపువాడు? ఎంత ఎత్తున్నా ఒక చిన్న పురుగుతో సమానం, అదే గాక యెహోవా ఇతనిని నాశనం చేయాలని నిర్ణయించుకున్నాడు.

దావీదు సంచిలో రాయిని తీసుకుంటూ శత్రువు వైపు పరిగెత్తాడు. ఆయన వడిసెలో రాయిని పెట్టి పైకి పట్టుకుని గాలిలో గిర్రున తిప్పాడు. గొల్యాతు బహుశా తన ఆయుధాలు మోసే అతనికి దగ్గర్లో ఉంటూ దావీదు వైపుకు వస్తున్నాడు. గొల్యాతు చాలా ఎత్తుగా ఉండడం అతనికి నష్టాన్ని తెచ్చింది, ఎందుకంటే అతని ఆయుధాన్ని మోసే సైనికుడు అంత ఎత్తుగా డాలును పట్టుకోలేడు. కాబట్టి అతని తలకి సరైన రక్షణ లేదు. దావీదు గురి చూసింది కూడా సరిగ్గా అక్కడే.—1 సమూయేలు 17:41. యెహోవా దేవునితో పోలిస్తే ఆ రాక్షసుడంతటి వాడు కూడా చిన్నవాడేనని దావీదు నమ్మాడు

*దావీదు రాయిని విసిరాడు. అది గాలిలో వెళ్తున్నప్పుడు అందరూ ఎంత నిశ్శబ్దంగా చూసి ఉంటారో ఊహించుకోండి. దావీదు మరో రాయి విసరాల్సిన పరిస్థితి రాకుండా యెహోవా చూసుకున్నాడు. ఆ రాయి సరిగ్గా వెళ్లి గొల్యాతు నుదుటికి తగిలింది. వెంటనే పెద్ద రాక్షసుడిలా ఉన్న గొల్యాతు కింద పడిపోయాడు. బహుశా అతని డాలు పట్టుకున్న సైనికుడు భయంతో పరుగు తీసి ఉంటాడు. దావీదు గొల్యాతు దగ్గరికి వెళ్లి అతని కత్తిని తీసుకుని దాంతోనే ఆ రాక్షసుడి తల తీసేశాడు.—1 సమూయేలు 17:48-51.*

*చివరికి సౌలుకు అతని సైనికులకి ధైర్యం వచ్చింది. పెద్ద కేకలు వేస్తూ వాళ్లంతా ఫిలిష్తీయుల వైపు పరుగెత్తారు. యెహోవా మిమ్మల్ని మా చేతికి అప్పగిస్తాడని దావీదు గొల్యాతుతో అన్న విధంగానే యుద్ధం జరిగింది.—1 సమూయేలు 17:47, 52, 53.*

*నేడు దేవుని సేవకులు ఆయుధాలతో యుద్ధం చేయరు. ఆ కాలం దాటిపోయింది. (మత్తయి 26:52) కానీ మనం దావీదు విశ్వాసాన్ని అనుసరించాల్సిన అవసరం ఇంకా ఉంది. ఆయనలానే మనం యెహోవా నిజంగా ఉన్నాడని, ఎంతో గౌరవంతో ఆరాధించాల్సిన ఏకైక దేవుడని గుర్తించాలి. కొన్నిసార్లు మన సమస్యల ముందు మనం చిన్నవాళ్లగా కనబడతాము, కానీ అపారమైన యెహోవా శక్తితో పోలిస్తే మన సమస్యలు చాలా చిన్నవి. యెహోవాను మన దేవునిగా చేసుకుంటే, దావీదులా ఆయన మీద విశ్వాసం ఉంచితే ఏ పరీక్ష ఏ సమస్య మనల్ని భయపెట్టలేదు.*

## 5. యుద్ధ వీరుల జీవితాలలో మంచి, చెడు విషయాలు.

***యుద్ధ వీరుడైన దావీదు పాపము మరియు పర్యవసానము :***

*పాపము: *చూడడానికి అందముగా వుంటుంది. *చేస్తున్నప్పుడుఆనందాన్నిస్తుంది. *చేసాక ఆవేదన మిగుల్చుతుంది. ఏదేనులో హవ్వకు ....*పండు అందముగా కనిపించింది. *తింటున్నప్పుడు ఆనందాన్నిచ్చింది. *తిన్నాక ఆవేదన మిగిల్చింది.*

*అది సృష్టి ఆరంభములో మొదలై ఆ వేదన నేటికి కొనసాగుతుంది.*

*దావీదు జీవితంలో కూడా ఇదే జరిగింది. * బత్షెబచూపులకు అందముగా కనిపించింది. * ఆమెతో పాపం ఆనందాన్నిచ్చింది. *తర్వాత ఆవేదన మిగిల్చింది. *పుట్టిన బిడ్డ చనిపోయాడు. *పిల్లలు వ్యభిచారులయ్యారు.*పిల్లలు హంతకులయ్యారు. *కన్నకొడుకే దావీదును చంపడానికి కంకణం కట్టుకున్నాడు. *కనీసం చెప్పులు లేకుండా రాజైన దావీదు కొండలకు పారిపోవలసి వచ్చింది. *కుక్క వంటి "షిమి " ఓ దుర్మార్గుడా, నరహంతకుడా! ఛీ! ఛో ...అంటూ దూషిస్తూ, శపిస్తూ వుంటే, మౌనముగా తల వంచాల్సి వచ్చింది. *దేవుని పక్షంగా యుద్దాలు చెయ్యడానికి దావీదును దేవుడు ఏర్పాటు చేసుకున్నాడు. ఇప్పుడు ప్రజలు ఇక నీవు యుద్దాలు చెయ్యొద్దని ప్రమాణం చేయించారు. ఇట్లా... ఎన్నో! ఎన్నెన్నో!*

కారణం: 1.పొరుగు వాని భార్యను ఆశించడం ద్వారా 10వ ఆజ్ఞను మీరి,వ్యభిచారిగా మారాడు. 2.ఆమె భర్తను చంపించడం ద్వారా నరహంతకుడయ్యాడు.

*ఇంతకీ ఎవరీ దావీదు? దేవుని చేత "నా హృదయానుసారుడు" అని సాక్ష్యము పొందినవాడు. *గోల్యాతుపై విజయం దావీదుకీర్తిని ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్ళితే, బత్సేబతో పాపం దావీదును పతనం అంచులకు తీసుకొని వచ్చింది. ప్రవక్త నాతాను వచ్చి " ఆ మనుష్యుడవు నీవే" అంటూ దావీదు పాపం బయటపెట్టాడు. అప్పట్లో టి. వి చానల్స్ లేవు కాబట్టి దావీదు బ్రతికిపోయాడు అనుకొంటున్నామా? ఉంటే,10 చానెల్స్ కవర్ చేసేవేమో? కాని దేవుడు దావీదు పాపాన్ని 2000 భాషల్లోకి తర్జుమా చేయించాడు. దేవుడు పాపివైన నిన్ను ప్రేమిస్తాడు గాని, నీ పాపాన్ని ఎప్పటికి ప్రేమించడు, సహించడు. అదెట్లా సాధ్యం? మన ఇంట్లో ఎవరయినా కాన్సర్ తో బాధపడుతుంటే, ఆ రోగిని ప్రేమిస్తాం, కాని ఆ కాన్సర్ ని ప్రేమించం. అట్లా ....

"దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము నీ వాత్సల్య బాహుళ్యముచొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము." కీర్తనలు 51:1 పాపముతో నిండిన లోకములో, పాపపు శరీరంతో జీవిస్తున్నాం. గనుక పాపంలో పడటం అత్యంత సులభం. అట్లా అని, పాపపు శరీరంతో ఉన్నాము కాబట్టి పాపము చెయ్యడం సహజం. అని, నీకు నీవే సర్ది చెప్పుకొనే ప్రయత్నం చెయ్యొద్దు. ఆ పాపంలోనే నిలచియుండే ప్రయత్నం చెయ్యొద్దు.

హృదయానుసారుడైన దావీదే పాపం చేస్తే నేనెంత? అని ఆ పాపాన్ని ఆదర్శంగా తీసుకొనే ప్రయత్నం చెయ్యొద్దు. దాని ఫలితం భయంకరం. హృదయానుసారుడైన దావీదే పశ్చాత్తాపపడితే, ఆ పశ్చాత్తాపం నాలో ఎందుకు ఉండకూడదు? అని దానిని ఆదర్శంగా తీసుకో. దాని ఫలితం "సమాధానం". దావీదు ఎంతగా ఏడ్చాడు అంటే, తన కన్నీటితో తన పరుపు తెలిపోయిందట. ఇది సాధ్యమా? కాదు. "పరుపు" అంటే "సుఖం" .... అంటే తన వేదన, కన్నీళ్లు ముందు సుఖం తేలిపోయింది. తాను చేసిన ఘోరమైన పాపాలకు ఏమంచి కార్యముగాని, తాను అర్పించే ఏవిధమైన బలిఅర్పణ గాని తన పాపాన్ని పావనం చెయ్యలేదు. పాప క్షమాపణ కలిగేందుకు మిగిలియున్న ఒకే ఒక్క మార్గం ఆయన కృప, కరుణా వాత్సల్యం. ఇక ఏది ఆయన పాపాన్ని పరిహరించలేదు. అందుకే ఆయన కృపకై అర్థిస్తున్నాడు. రోధిస్తున్నాడు. నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము. కీర్తనలు 51:2

దావీదు చేస్తున్న ఈ పాప ప్రక్షాళనా ప్రార్ధనలో, మొదటి, రెండు చరణాల్లో 3 అంశాలు ప్రస్తావిస్తున్నాడు. 1. నా అతిక్రమములను తుడచివెయ్యి (అతిక్రమములు అంటే దేవుని చట్టాన్ని ఉల్లంఘించడం.) 2. నా దోషమును కడుగు (దోషములు లేదా అపరాధములు అంటే " తప్పు అని తెలిసినా మనము చేసిన పనులు.) 3. నా పాపమును పవిత్రపరచు. (పాపము మన పుట్టుకతోనే మనలను వెంటాడేది.) ఈ 3 అంశాలు దావీదు ఒప్పుకోవడం ద్వారా తన మొత్తం జీవితాన్నే దేవుని పాదాల చెంత అప్పగించి నట్లయింది.

## 6. యుద్ధవీరులను ప్రభావితం చేసిన విషయాలు.

***యుద్ధ వీరుడైన గిద్యోను ను ప్రభావితం చేసిన మరియు మనకు పాఠాలు నేర్పిస్తున్న అతని జీవితంలోని పరిస్థితులు (న్యాయాధి 4-6)***

*యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము!"*

*వాళ్ళు మిడతల దండువలె అసంఖ్యాకంగా ఉండి, పచ్చని పొలాలను పాడుదిబ్బలుగా చేస్తున్నారు. ఇశ్రాయేలులో కొంతకాలంగా న్యాయాధిపతులు పరిపాలిస్తున్నారు, ఆ సమయంలో ఇశ్రాయేలీయులు దుర్భర స్థితిలో ఉన్నారు. ఏడు సంవత్సరాలపాటు, విత్తిన విత్తనాలు మొలకెత్తడం మొదలెట్టిన వెంటనే మిద్యానీయులు, అమాలేకీయులు, తూర్పుననుండే వాళ్ళు ఒంటెలపై గుంపులు గుంపులుగా వచ్చి దేశాన్ని దోచుకునేవారు. దాడిచేస్తున్నవారి పశువులు పచ్చిక మైదానాల్లోపడి పచ్చనిదంతా మేసేసేవి. కానీ ఇశ్రాయేలీయులకు గాడిదలు లేవు, ఎద్దులు లేవు, గొఱ్ఱెలు లేవు. మిద్యానీయుల భయం ఎంతగా ఉండేదంటే నిరుపేదలైపోయిన ఇశ్రాయేలీయులు పర్వతాలను, గుహలను, చొరబడడానికి కష్టమైన ప్రాంతాలను ఆశ్రయించేవారు. ఎందుకంతటి దుస్థితి? మతభ్రష్ట ఇశ్రాయేలీయులు అబద్ధ దేవుళ్ళను సేవిస్తున్నారు. దానితో యెహోవా వారిని అణచివేసే వారికి వదిలేశాడు. ఇశ్రాయేలీయులు తామిక భరించలేని పరిస్థితి వచ్చినప్పుడు సహాయం కోసం యెహోవాను అర్థించేవారు.*

*ఆయన వాళ్ళ మొర వింటాడా? ఇశ్రాయేలీయుల అనుభవం మనకు ఎలాంటి పాఠాన్ని బోధిస్తుంది?— న్యాయాధిపతులు 6:1-6.*

*జాగ్రత్తగల రైతా లేక "పరాక్రమముగల బలాఢ్యుడా"?*

*ఇశ్రాయేలు రైతులు సాధారణంగా ఎద్దును, నూర్చెడి మ్రానును ఉపయోగించి గోధుమలు నూర్చేవారు, ఈ పని ఆరుబయట గాలి బాగా వీస్తున్న స్థలంలో చేసేవారు, అలాగైతే ధాన్యాన్ని తూర్పారబట్టినప్పుడు పొట్టు గాలికి ఎగిరిపోయి ధాన్యం మాత్రం మిగులుతుంది. కానీ అలా తూర్పారబడితే, పంటలను దోచుకుపోవాలని చూస్తున్న దోపిడిదారులకు వారి పని స్పష్టంగా తెలిసిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి మిద్యానీయులకు కనబడకుండా ఉండాలని గిద్యోను ద్రాక్షగానుగలో గోధుమలు నూర్చేవాడు, ఈ గానుగ బహుశా రాయితో తొలిచిన, పైకప్పు గల ఒక పెద్ద తొట్టి అయ్యుండవచ్చు. (న్యాయాధిపతులు 6:11) అక్కడ ధాన్యాన్ని కొద్ది పరిమాణంలో తీసుకుని ఒక కర్రతో దుళ్ళగొట్టి ఉండవచ్చు. అప్పుడున్న పరిస్థితుల్లో, గిద్యోను అందుబాటులో ఉన్నవి ఉపయోగించుకుంటున్నాడు. యెహోవా దూత ప్రత్యక్షమై, "పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడు" అని చెప్పినప్పుడు గిద్యోనుకు ఎంత ఆశ్చర్యం కలిగివుంటుందో ఊహించండి! (న్యాయాధిపతులు 6:12) ద్రాక్షగానుగలో రహస్యంగా ధాన్యం నూరుస్తున్న గిద్యోను తాను పరాక్రమశాలినని ఎంతమాత్రం భావించి ఉండకపోవచ్చు. అయినప్పటికీ, ఆ మాటలు గిద్యోను ఇశ్రాయేలులో పరాక్రమముగల నాయకుడు కాగలడని దేవునికున్న నమ్మకాన్ని సూచిస్తున్నాయి.*

*“మిద్యానీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షింపుము” అని యెహోవా గిద్యోనుకు ఆజ్ఞాపించినప్పుడు, ఆయన వినయంగా ఇలా అన్నాడు: “చిత్తము నా యేలినవాడా, దేని సహాయముచేత నేను ఇశ్రాయేలీయులను రక్షింపగలను? నా కుటుంబము మనష్షే గోత్రములో ఎన్నికలేనిదే. నా పితరుల కుటుంబములో నేను కనిష్ఠుడనై యున్నాను.” జాగ్రత్తపరుడైన గిద్యోను, మిద్యానీయులపై దాడి చేయడంలో దేవుడు తనకు తోడై ఉంటాడని చూపించే సూచన ఇవ్వమని అడుగుతాడు, హామీ ఇవ్వమని ఆయన సహేతుకంగా అడిగినదాని ప్రకారం చేయడానికి యెహోవా సుముఖత చూపించాడు. కాబట్టి తనను చూడడానికి వచ్చిన దూతకు గిద్యోను ఆహారమును అర్పణముగా అర్పించినప్పుడు ఆ రాతిలో నుండి అగ్ని వచ్చి ఆ అర్పణను దహించివేస్తుంది. యెహోవా గిద్యోను భయాన్ని పోగొట్టిన తర్వాత, ఆ స్థలంలో గిద్యోను ఒక బలిపీఠం కడతాడు.— న్యాయాధిపతులు 6:12-24.*

*“బయలు వాదించుకొననిమ్ము”*

*ఇశ్రాయేలీయులకున్న అతిపెద్ద సమస్య మిద్యానీయుల అణచివేత కాదుగానీ, బయలు ఆరాధనకు వారు దాసోహమవడం. యెహోవా “రోషముగల దేవుడు,” ఇతర దేవుళ్ళను ఆరాధిస్తూనే ఎవరూ ఆయనను అంగీకారమైన విధంగా సేవించలేరు. (నిర్గమకాండము 34:14) కాబట్టి, ఆయన తండ్రి బయలు కోసం నిర్మించిన బలిపీఠాన్ని నాశనం చేసి, దేవతాస్తంభమును నరికివేయమని యెహోవా గిద్యోనుకు ఆజ్ఞాపిస్తాడు.*

*గిద్యోను తాను ఈ పని పగటిపూట చేస్తే తన తండ్రి ప్రతిస్పందన, ఇతరుల ప్రతిస్పందన ఎలావుంటుందోనని భయపడి, పదిమంది సేవకులను తీసుకుని వెళ్ళి రాత్రివేళ ఆ పని పూర్తిచేస్తాడు.*

*గిద్యోను అలా జాగ్రత్త వహించడం సరైనదే, ఎందుకంటే ఆయన చేసిన "అపచారాన్ని" చూసిన స్థానిక బయలు ఆరాధకులు ఆయన ప్రాణం తీయాలని కోరారు. అయితే, గిద్యోను తండ్రి యోవాషు బలమైన తర్కంతో వారితో వాదించి, బయలు నిజంగానే దేవుడైతే ఆయన తనను తాను కాపాడుకొని ఉండేవాడని వాదిస్తాడు. అప్పుడు ఆయన తన కుమారుడికి యెరుబ్బయలు అని పేరు పెడతాడు, దానికి "బయలు వాదించుకొననిమ్ము" అని అర్థం.— న్యాయాధిపతులు 6:25-32.*

*సత్యారాధన పక్షాన ధైర్యంగా నిలబడే తన సేవకులను దేవుడు ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తాడు. మిద్యానీయులు, వారి మిత్ర పక్షాలవారు మళ్ళీ ఇశ్రాయేలు క్షేత్రంపై దాడి చేసినప్పుడు, 'యెహోవా ఆత్మ గిద్యోనును ఆవేశిస్తుంది.' (న్యాయాధిపతులు 6:34) గిద్యోను దేవుని ఆత్మ లేదా చురుకైన శక్తి ప్రభావంతో మనష్షే, ఆషేరు, జెబూలూను, నఫ్తాలి గోత్రాల్లో నుండి సైన్యాన్ని ఏర్పాటు చేస్తాడు.— న్యాయాధిపతులు 6:35. గిద్యోను దగ్గర ఇప్పుడు 32,000 మంది సైన్యం ఉన్నా, ఆయన దేవుణ్ణి ఒక సూచన కోసం అడుగుతాడు. కళ్ళమున ఉంచబడిన గొఱ్ఱెబొచ్చు మీద మాత్రం మంచుపడి మిగతా నేలంతా పొడిగా ఉంటే, దేవుడు ఇశ్రాయేలును తన ద్వారా రక్షిస్తాడని సూచిస్తుంది.*

*యెహోవా ఆ అద్భుతాన్ని చేస్తాడు, ఈసారి గొఱ్ఱెబొచ్చు పొడిగా ఉండి మిగతా నేలంతా మంచుతో తడిసేలా చేయడం ద్వారా మళ్ళీ ధ్రువీకరించమని గిద్యోను అడగడంతో యెహోవా అలాగే చేస్తాడు. గిద్యోను అతి జాగ్రత్త చూపిస్తున్నాడా? లేదు, ఎందుకంటే ఆయన హామీ ఇవ్వమని అడిగినప్పుడు యెహోవా ఆ హామీ ఇచ్చాడు. (న్యాయాధిపతులు 6:36-40) నేడు మనం అలాంటి అద్భుతాలు జరగాలని ఆశించం. అయినప్పటికీ, యెహోవా వాక్యం నుండి మనం ఆయన మార్గదర్శకాన్ని, హామీని పొందవచ్చు.*

*దేవుడు అప్పుడు, గిద్యోను సైన్యం చాలా పెద్దగా ఉందంటాడు. అంత పెద్ద సైన్యంతో ఇశ్రాయేలీయులు తమ శత్రువులపై విజయం సాధిస్తే, వారు తమను తామే రక్షించుకున్నామని గొప్పలు చెప్పుకోవచ్చు. కానీ రాబోయే విజయానికి యెహోవాకు ఘనత దక్కాలి. కాబట్టి పరిష్కారమేమిటి? భయపడేవాళ్ళు వెళ్ళిపోవచ్చని చెబుతూ గిద్యోను మోషే ధర్మశాస్త్రంలోని ఒక ఏర్పాటును ఉపయోగించుకుంటాడు. అప్పుడు 22,000 మంది వెళ్ళిపోయారు, దానితో కేవలం 10,000 మంది మాత్రమే మిగిలారు.— ద్వితీయోపదేశకాండము 20:8; న్యాయాధిపతులు 7:2, 3.*

*దేవుని దృక్కోణం నుండి చూస్తే, ఇంకా చాలామందే ఉన్నారు. వాళ్ళను నీళ్ళ దగ్గరికి తీసుకువెళ్ళమని గిద్యోనుకు చెప్పబడింది. దేవుడు గిద్యోను వారిని ఎర్రటి ఎండలో నది దగ్గరికి తీసుకువెళ్ళేలా చేశాడని యూదా చరిత్రకారుడైన జోసీఫస్ చెబుతున్నాడు.*

ఏదేమైనప్పటికీ, వాళ్ళు నీళ్ళు ఎలా తాగుతున్నారో గిద్యోను గమనిస్తాడు. వాళ్లలో కేవలం 300 మంది మాత్రమే ఒక చేత్తో నీళ్ళు తీసుకుని త్రాగుతూ శత్రువులు దాడి చేస్తారేమోనని చుట్టూ పరికిస్తుంటారు. అలా జాగ్రత్తగా ఉన్న 300 మంది మాత్రమే గిద్యోనుతోపాటు వెళతారు. (న్యాయాధిపతులు 7:4-8) మిమ్మల్ని మీరు వాళ్ళ స్థానంలో ఊహించుకోండి. మీ శత్రువుల సంఖ్య 1,35,000 కాబట్టి, కేవలం యెహోవా శక్తితోనే విజయం సాధ్యమవుతుంది గానీ మీ సొంతశక్తితో కాదని మీరు అంగీకరించవలసిందే. ఒక పనివాడిని తీసుకుని వెళ్ళి మిద్యానీయుల దండును వేగుచూసి రమ్మని దేవుడు గిద్యోనుకు చెబుతాడు. అక్కడ ఉన్నప్పుడు గిద్యోను, ఒక వ్యక్తి తనకు వచ్చిన ఒక కలను తన చెలికానికి చెబుతూ దేవుడు మిద్యానును గిద్యోనుకు అప్పగించడానికి నిశ్చయించుకున్నాడనే భావం వచ్చేలా దాన్ని వివరించడాన్ని వింటాడు. సరిగ్గా అదే గిద్యోనుకు కావలసిన ప్రోత్సాహం. దానితో, తనకు, తన 300 మందికి యెహోవా మిద్యానీయుల మీద విజయం అనుగ్రహిస్తాడనే నమ్మకం గిద్యోనులో కలుగుతుంది.— న్యాయాధిపతులు 7:9-15.

**యుద్ధతంత్రం :**

300 మంది ఒక్కో గుంపులో 100 మంది చొప్పున మూడు గుంపులుగా విడిపోతారు. ప్రతి ఒక్కరికీ ఒక బూర, ఒక పెద్ద వట్టికుండ ఇవ్వబడతాయి. బయటకు కనబడకుండా దివిటీ ఆ కుండ లోపల ఉంటుంది.

*గిద్యోను మొదట ఈ ఆజ్ఞ ఇచ్చాడు: 'నన్ను చూచి నేను చేయునట్లు చేయుడి; నేను బూర ఊదునప్పుడు మీరును బూరలను ఊదుచు, యెహోవాకును గిద్యోనుకును విజయము అని కేకలు వేయవలెను.'— న్యాయాధిపతులు 7:16-18, 20.*

*300 మంది ఇశ్రాయేలు యోధులు మెల్లగా శత్రువుల దండు కొట్టకొనకు వెళతారు. అప్పుడు రాత్రి దాదాపు పది గంటలవుతోంది, సరిగ్గా అది కావలివారు మారే సమయం. ఇది దాడి చేయడానికి అనువైన సమయం, ఎందుకంటే అప్పుడే పనిలోకి వచ్చిన కావలివారి కళ్ళు చీకటికి అలవాటు పడడానికి కొంత సమయం పడుతుంది. మిద్యానీయులు ఎంతగా భయకంపితులవుతారో! హఠాత్తుగా 300 కుండలను పగులగొట్టడం, 300 బూరల ధ్వని, 300 మంది కేకలు వేయడం అన్నీ కలిపి ఒక్కసారిగా నిశ్శబ్దాన్ని పటాపంచలు చేసేస్తాయి. ముఖ్యంగా, "యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము" అనే కేకలు విని నిర్ఘాంతపోయిన మిద్యానీయులు తామూ కేకలు వేయడం మొదలుపెట్టడంతో మరింత గందరగోళం ఏర్పడుతుంది. ఆ గందరగోళంలో శత్రువెవరో మిత్రుడెవరో వాళ్లకు అర్థంకాదు. 300 మంది తమ తమ నియమిత స్థలాల్లో కదలకుండా నిలబడి ఉండగా, దేవుడు శత్రువులు ఒకరినొకరు తమ సొంత ఖడ్గాలతో చంపుకునేట్లు చేస్తాడు. దండులోని వారంతా ఇటూ అటూ పరుగులు తీస్తున్నారు, తప్పించుకోవడానికి దారిలేదు, దొరికినవారు హతమార్చబడడంతో మిద్యానీయుల ముప్పు శాశ్వతంగా తొలగిపోతుంది.*

## 7. యుద్ధ వీరుడైన గిద్యోను జీవితం నన్ను ప్రభావితం చేసింది.

***గిద్యోను జీవితంలోని కొన్ని విషయాలను పరిశీలించడం ద్వారా నేను ప్రభావితం చేయబడ్డాను. వాటిని ఈ క్రింద వివరిస్తున్నాను.***

*"నేను మిమ్మును ఏలను, నా కుమారుడును మిమ్మును ఏలరాదు, యెహోవా మిమ్మును ఏలును."— న్యాయాధిపతులు 8:23. అయితే అపరిపూర్ణుడైన గిద్యోను అన్నివేళలా మంచి అవగాహనను ప్రదర్శించలేదు. ఏదో తెలియని కారణంగా, ఆయన యుద్ధంలో లభించిన దోపుడు సొమ్ముతో ఒక ఏఫోదును చేసి నగరంలో అందరికీ కనిపించేలా పెడతాడు. ఇశ్రాయేలీయులందరూ దానిని "అనుసరించి వ్యభిచారులైరి" అని వృత్తాంతం తెలియజేస్తోంది. వారు దాన్ని ఆరాధిస్తారు, అది గిద్యోనుకు, ఆయన ఇంటివారికి కూడా ఒక ఉరిలా తయారవుతుంది. అయినప్పటికీ, ఆయన పూర్తిగా విగ్రహారాధకుడిగా మారలేదు, ఎందుకంటే లేఖనాలు ఆయనను యెహోవా మీద విశ్వాసం ఉన్న వ్యక్తిగానే పేర్కొంటున్నాయి.— న్యాయాధిపతులు 8:27; హెబ్రీయులు 11:32-34. గిద్యోను కథ హెచ్చరికా పాఠాన్ని, ప్రోత్సాహాన్నిచ్చే పాఠాన్ని బోధిస్తుంది. మన తప్పుడు ప్రవర్తన మూలంగా యెహోవా ఒకవేళ మననుండి తన ఆత్మను, ఆశీర్వాదాన్ని తీసేస్తే అప్పుడు మన ఆధ్యాత్మిక స్థితి మిడతలు నాశనం చేసిన దేశంలోని నిరుపేద నివాసుల స్థితిలా తయారవుతుంది.*

*మనం అపాయకరమైన కాలాల్లో జీవిస్తున్నామనీ, యెహోవా ఆశీర్వాదము "ఐశ్వర్యమిచ్చును, నరుల కష్టముచేత ఆ యాశీర్వాదము ఎక్కువకాదు" అనీ మనం ఎన్నడూ మరచిపోకూడదు. (సామెతలు 10:22) మనం 'హృదయపూర్వకముగాను మనఃపూర్వకముగాను ఆయనను సేవిస్తాము' కాబట్టి మనం ఆయనిచ్చే ఆశీర్వాదాలను అనుభవిస్తాం. లేకపోతే, ఆయన మనల్ని నిరాకరిస్తాడు.— 1 దినవృత్తాంతములు 28: 9.*

*గిద్యోను గురించిన వృత్తాంతం నుండి మనం ప్రోత్సాహం పొందవచ్చు, ఎందుకంటే ఎంతో బలహీనంగా లేదా నిస్సహాయంగా కనిపించేవారిని ఉపయోగించి కూడా యెహోవా తన ప్రజలను ఎలాంటి ప్రమాదం నుండైనా తప్పించగలడని అది నిరూపిస్తోంది. గిద్యోను ఆయన 300 మంది 1,35,000 మంది మిద్యానీయులను నాశనం చేయగలగడం దేవుని అనంతమైన శక్తికి నిదర్శనంగా ఉంది. మనం చాలా దుర్భరమైన స్థితిలో ఉండి, మన శత్రువులకన్నా చాలా తక్కువ సంఖ్యలో ఉండవచ్చు. అయినప్పటికీ, గిద్యోనుకు సంబంధించిన బైబిలు వృత్తాంతం యెహోవా మీద విశ్వాసం ఉంచమని మనల్ని ప్రోత్సహిస్తోంది, ఆయన తనపై విశ్వాసం ఉంచేవారందరినీ ఆశీర్వదించి, విడిపిస్తాడు.*

*గిద్యోను—తన తండ్రి కుటుంబంలో 'కనిష్ఠుడు'*

*మనష్షే గోత్రానికి చెందిన బలిష్టుడూ యౌవనుడూ అయిన గిద్యోను ఇశ్రాయేలు చరిత్రలోని అల్లకల్లోలమైన కాలంలో జీవించాడు. ఆ కాలంలో దేవుని ప్రజలు మిద్యానీయుల అణిచివేత క్రింద ఏడేళ్లపాటు బాధననుభవించారు.*

*ఇప్పుడు యెహోవా తన ప్రజలను విమోచించే సమయం వచ్చింది. కాబట్టి, ఒక దేవదూత గిద్యోనుకు కనిపించి, "పరాక్రమముగల బలాఢ్యుడా, యెహోవా నీకు తోడైయున్నాడని" అన్నాడు. గిద్యోను వినయం గలవాడు, కాబట్టి అతడు ఎదురుచూడని ఈ మెప్పుకోలుకు వెంటనే మైమరచిపోలేదు. బదులుగా, ఆయన దేవదూతతో గౌరవపూర్వకంగా, "చిత్తము నా యేలినవాడా, యెహోవా మాకు తోడైయుండినయెడల ఇదంతయు మాకేల సంభవించెను?" అన్నాడు. దేవదూత విషయాన్ని స్పష్టం చేసి, "మిద్యానీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షింపుము" అని గిద్యోనుతో అన్నాడు. దానికి గిద్యోను ఎలా ప్రతిస్పందించాడు? తనను తాను గొప్ప చేసుకునేందుకు ఇది మంచి అవకాశమని ఈ నియామకాన్ని ఆత్రంగా చేజిక్కించుకునే బదులు గిద్యోను, "చిత్తము నా యేలిన వాడా, దేని సహాయముచేత నేను ఇశ్రాయేలీయులను రక్షింపగలను? నా కుటుంబము మనష్షే గోత్రములో ఎన్నికలేనిదే. నా పితరుల కుటుంబములో నేను కనిష్ఠుడనై యున్నానని" సమాధానమిచ్చాడు. ఎంతటి వినయం!—న్యాయాధిపతులు 6:11-15.*

*గిద్యోనును యుద్ధానికి పంపే ముందు యెహోవా ఆయనను పరీక్షించాడు. ఎలా? తన తండ్రి బయలు కోసం కట్టించిన బలిపీఠాన్ని కూలద్రోయమనీ, దాని ప్రక్కన నిలబెట్టిన దేవతాస్తంభాన్ని పడద్రోయమనీ ఆయన గిద్యోనుకు చెప్పాడు. ఈ పనిని నెరవేర్చడానికి ఎంతో ధైర్యం అవసరం, కానీ గిద్యోను వినయాన్నీ తెలివినీ కూడా ప్రదర్శించి ఆ పనిని నెరవేర్చాడు.*

*తనను తాను నలుగురికీ తెలిసేలా చేసుకునే బదులు, ఎక్కువమంది తనను గమనించలేని రాత్రి వేళలో ఆయనా పనిని చేశాడు. అంతేగాక, గిద్యోను తన పనిని తగినంత జాగ్రత్తతో నిర్వర్తించాడు. అతడు తనతోపాటు పదిమంది సేవకులను తీసుకువెళ్లాడు, బహుశా వారిలో కొందరు కాపలాగా ఉండగా మిగతావాళ్లు బలిపీఠాన్ని, దేవతాస్తంభాన్ని నాశనం చేయడానికే ఆయనలా తీసుకుని వెళ్లివుండవచ్చు.*

*ఏదేమైనప్పటికీ, యెహోవా ఆశీర్వాదంతో, గిద్యోను తన నియామకాన్ని నెరవేర్చాడు. తగిన సమయంలో ఇశ్రాయేలీయులను మిద్యానీయుల చేతుల్లో నుండి విమోచించటానికి దేవుడు ఆయనను ఉపయోగించుకున్నాడు.—న్యాయాధిపతులు 6:25-27.*

***పిరికివ్యక్తి అయిన గిద్యోను దేవుడు తన ప్రణాళిక చొప్పున దర్శించాడు, తన ప్రజల విడుదల కొరకు యుద్ధ వీరుడిగా ఉపయోగించుకున్నాడు, ఆ క్రమంలో అతని జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు, నా ఆధ్యాత్మిక జీవితంలోని సేవ అనుభవము మరియు వ్యక్తిగత విశ్వాస జీవితమును బలపరిచాయి. ఆనాటి భక్తుల జీవితాలలో ఈనాటి మనలను బలపరిచే అనుభవాలను దేవుడు సిద్ధం చేశాడు.***

*మనం చాలా దుర్భరమైన స్థితిలో ఉండి, మన శత్రువులకన్నా చాలా తక్కువ సంఖ్యలో ఉండవచ్చు. అయినప్పటికీ, గిద్యోనుకు సంబంధించిన బైబిలు వృత్తాంతం యెహోవా మీద విశ్వాసం ఉంచమని మనల్ని ప్రోత్సహిస్తోంది, ఆయన తనపై విశ్వాసం ఉంచేవారందరినీ ఆశీర్వదించి, విడిపిస్తాడు.*

## 8.గిద్యోను జీవితముతో నా జీవితమును పోల్చగలను.

***యుద్ధవీరుడైన గిద్యోను జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను నా జీవితంలోని అనుభవాలతోను సరి పోల్చగలను. అవి ఏమిటంటే....***

*దేవునికి అవిధేయత చూపించడం ద్వారా ఇశ్రాయేలీయులు అనేకసార్లు పునరావృతమయ్యే ఒక విధానాన్ని కొనసాగించారు. అదేమిటంటే: ఇశ్రాయేలీయులు చాలా సంవత్సరాలుగా దేవునికి అవిధేయత చూపిస్తున్నారు, అప్పుడు దేవుడు వారిని ఓడించడానికి వారి మీదకు వారి శత్రువులను అనుమతించడం ద్వారా వారిని శిక్షిస్తున్నాడు, ఈ శత్రువులు ఇశ్రాయేలీయుల మీద దాడి చేసి వారిని దోచుకోవడం, వారి ఆస్తిని నాశనం చెయ్యడం, వారిలో అనేకమందిని చంపడం. ఇశ్రాయేలీయుల శత్రువులు చాలా సంవత్సరాలు వారిని అణచివేసిన తరువాత, ఇశ్రాయేలీయులు తమ పాపం విషయంలో పశ్చాత్తాపపడడం, తమను రక్షించమని దేవుణ్ణి అడగడం. ఇశ్రాయేలీయులు పశ్చాత్తాపపడిన ప్రతీసారి, దేవుడు వారిని కాపాడుతుండేవాడు, వారికి ఒక విమోచకుని అనుగ్రహించడం ద్వారా వారిని కాపాడుతుండేవాడు-వారి శత్రువులకు వ్యతిరేకంగా పోరాడి వారిని ఓడించేవాడు. వారి దేశంలో నెమ్మది ఉండేది. ఆ న్యాయాధిపతి వారిని సరిగా పరిపాలించేవాడు. దేవుడు ఇశ్రాయేలీయులను ఓడించేందుకు వారి మీదకు మిద్యానీయులను అనుమతించడం ద్వారా దీనిని తిరిగి చేసాడు.*

*మిద్యానీయులు ఇశ్రాయేలీయుల పంటలను ఏడు సంవత్సరాలుగా ఆక్రమించారు. ఇశ్రాయేలీయులు చాలా భయపడ్డారు, మిద్యానువారు తమను కనుగొనకుండా వారు గుహలలో దాక్కునేవారు. చివరకు, తమ్మును రక్షించాలని వారు దేవుణ్ణి మొరపెట్టారు.*

*** ఇశ్రాయేలీయులలో గిద్యోను అనే మనిషి ఉన్నాడు. ఒక రోజున, అతను ఒక రహస్య స్థలంలో ధాన్యాన్ని దుళ్ళ గొట్టుతూ ఉన్నాడు. మిద్యానీయులు తనను చూడకుండా ఉండేలా రహస్యంగా ఆ పని చేస్తున్నాడు. దేవుని దూత గిద్యోను వద్దకు వచ్చి ఇలా అన్నాడు, "పరాక్రమము గల బలాడ్యుడా, వెళ్ళుము, మిద్యాను ప్రజల నుండి ఇశ్రాయేలీయులను రక్షించుము."*

***నేను కూడా నా జీవితంలో కొన్ని రకాల శ్రమను బట్టి భయముతో జీవిస్తున్నప్పుడు రక్షణ పొందిన తరువాత దేవుడు నన్ను తన వాక్యము ద్వారా ధైర్య పరిచాడు. విశ్వాస జీవితాన్ని బలపరిచాడు. భయ పడవద్దు అని దేవుని వాక్యము చేత అనేక సార్లు నన్ను ధైర్య పరిచాడు. దేవుని సేవ చేస్తున్న సమయంలో సేవలో ఎదురైన అనేక శ్రమలలో కూడా ధైర్యము దేవుడు అనుగ్రహించాడు. నశించిపోతున్న ప్రజలను రక్షించడానికి దేవుడు నన్ను పిలిచాడు.***

*** గిద్యోను తండ్రి ఒక విగ్రహాన్ని ప్రతిష్టించాడు. ఆ బలిపీఠాన్ని కూలద్రోయాలని దేవుడు గిద్యోనుకు మొదట చెప్పాడు. అయితే ప్రజల విషయంలో గిద్యోను భయపడ్డాడు, అతను రాత్రిపూట వరకు వేచి ఉన్నాడు అప్పుడు అతడు బలిపీఠాన్ని పడగొట్టి దానిని సమూలంగా నాశనం చేసాడు.*

*దానికి సమీపంలోనే గిద్యోను దేవునికి ఒక క్రొత్త బలిపీఠాన్ని నిర్మించాడు, దానిమీద దేవునికి హోమబలి అర్పించాడు. మరుసటి ఉదయం బలిపీఠం ముక్కలుగా చెయ్యబడడం, అది పూర్తిగా నాశనం కావడం ప్రజలు, వారు చాలా కోపగించుకొన్నారు. వారు గిద్యోనును చంపడానికి అతని ఇంటికి వెళ్ళారు. అయితే గిద్యోను తండ్రి ఇలా చెప్పాడు, "మీరు మీ దేవునికి సహాయం చెయ్యడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు? అతను దేవుడు అయితే తనను తాను కాపాడుకోనివ్వండి!" ఆ విధంగా చెప్పిన కారణంగా ప్రజలు గిద్యోనును చంపలేదు.*

***దేవునికి వ్యతిరేకమైన ప్రవర్తన మరియు దేవునికి వ్యతిరేకమైన మానవ ఆశలు కొన్నిసార్లు మన హృదయాలలో విగ్రహాలుగా నిలిచి ఉంటాయి. వాటిని పడగొట్టి జీవముగల దేవుని మన హృదయంలో నిలుపుకోవాలని నేను గ్రహించి సంఘ పరిచర్యలో విశ్వాసులను హెచ్చరించే దేవుడు అనుగ్రహించాడు. ఆ విధంగా దేవుడు నేను సరి చేసుకున్న సందర్భాల్లో అత్యధికమైన ఆశీర్వాదాలను నాకు అనుగ్రహించాడు నేను వాటిని అనుభవించాను. విశ్వాసులు మరియు నేను హెచ్చరించిన కొందరు వ్యక్తులు కూడా తమను తాము సరి చేసుకున్నప్పుడు దేవుడు వారి జీవితంలో గొప్ప కార్యాలు చేశాడు.***

*అప్పుడు మిద్యానీయులు తిరిగి ఇశ్రాయేలీయుల నుండి దోచుకోడానికి వచ్చారు. గిద్యోను ఇశ్రాయేలీయులందరినీ ఒక చోట సమావేశపరచాడు, యుద్ధం చెయ్యాలని వారికి చెప్పాడు.*

దేవుడు ఇశ్రాయేలీయులను కాపాడడానికి తనతో మాట్లాడాడు అనేది వాస్తవమైతే రెండు రుజువులు చూపించాలని గిద్యోను దేవుణ్ణి అడిగాడు. మొదటి గురుతుకోసం, గిద్యోను నేలమీద ఒక గొర్రె చర్మం ఉంచాడు, ఉదయానికి గొర్రె చర్మం మీద మాత్రమే మంచు కురవాలి, దాని చుట్టూ ఉన్న నేలమీద మంచు కురవకూడదు అని దేవుణ్ణి అడిగాడు. దేవుడు ఆ విధంగానే చేసాడు.

మరుసటి రాత్రి, 'నేల తడిగా ఉండాలి, గొర్రె చర్మం పొడిగా ఉండాలి' అని గిద్యోను దేవుణ్ణి అడిగాడు. దేవుడు ఆ విధంగా కూడా చేసాడు. ఈ రెండు సూచనలను బట్టి మిద్యాను ప్రజల నుండి ఇశ్రాయేలీయులను రక్షించాలని దేవుడు నిజంగా కోరుకున్నాడని గిద్యోను విశ్వసించాడు.

**నేను ప్రభువు అప్పగించిన పరిచర్య కొరకు కొన్ని రుజువులను అడిగినప్పుడు దర్శనములు ద్వారా మరియు దైవజనుల ప్రవచనముల ద్వారా వాటిని వెల్లడి చేశాడు. కుటుంబము మరియు కొన్ని వ్యక్తిగత విషయాలలో కూడా నా ప్రార్థన లకు దేవుడు కొన్ని సూచనలను అనుగ్రహించి తన చిత్తము రుజువు చేశాడు. అందువలన నాలోనే వ్యక్తిగత విశ్వాస జీవితం మరింత అభివృద్ధి చెందినది. దేవుడు నమ్మదగినవాడు అని దేవుని పిలుపు ఎన్నడూ సందేహం తగినది కాదని నాకు దేవుడు అనుగ్రహించిన రోజులను బట్టి ఖచ్చితముగా నమ్ముతున్నాను. దేవుడు నమ్మదగినవాడు ఆయనను నమ్మిన వారిని విడువని వాడు.**

## 9.ఈ బైబిల్ స్టడీ ద్వారా నేర్చుకున్న విషయాలు.

*యుద్ధంలో సైనికుల జీవితమార్గం ఎల్లప్పుడూ కష్టంగానే ఉంటుంది. ఆయుధ సామాగ్రినంతటినీ ధరించుకొని, ఎండనకా వాననకా వేలాది కిలోమీటర్లు కవాతుచేయడాన్నీ, ఆయుధాల్ని ఉపయోగించడంలో కఠినమైన శిక్షణను పొందడాన్నీ లేక, పెద్ద పెద్ద ఉపద్రవాల్ని తెచ్చిపెట్టే హింసాత్మక పరిస్థితులన్నింటి నుండీ మిమ్మల్ని మీరు కాపాడుకోవడాన్నీ ఊహించుకోండి. అయినా, దేశాలమధ్య జరిగే యుద్ధాల్లో నిజ క్రైస్తవులు భాగం వహించరన్నది నిజం. (యెషయా 2:2-4; యోహాను 17:14) అయినప్పటికీ, ఆధ్యాత్మిక భావంలో చూస్తే, మనమంతా యుద్ధంలో ఉన్నామనే విషయాన్ని మనమెన్నటికీ మర్చిపోకూడదు. యేసుక్రీస్తు ఎడలా, భూమిపై ఉన్న ఆయన అనుచరుల ఎడలా సాతానుకు పూర్తి ద్వేషం ఉంది. (ప్రకటన 12:17) నిజానికి, యెహోవా దేవుని సేవ చేయాలని నిశ్చయించుకొనే వారందరూ ఆధ్యాత్మిక యుద్ధాన్ని సాగించే సైనికులుగా చేర్చుకోబడుతున్నారు.—2 కొరింథీయులు 10:4. యేసు మారుటి సహోదరుడైన యూదా ఇలా రాస్తున్నాడు: "ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణనుగూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నపడుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ ["విశ్వాసము," NW] నిమిత్తము మీరు ["గట్టి పోరాటము," NW] పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను."(యూదా 3)*

*‘మంచి పోరాటం పోరాడాలని’ యూదా క్రైస్తవులకు ఉద్బోధిస్తున్నప్పుడు, “వేదన” కోసం ఉపయోగించే మాటకు సంబంధించిన ఓ పదాన్ని ఆయన ఉపయోగిస్తున్నాడు. అవును, ఈ పోరాటం కష్టంగానూ, వేదన కల్గించేదిగానూ ఉండవచ్చు! ఈ యుద్ధంలో తాళుకోవడం కష్టంగా ఉన్నట్టు మీకు కొన్నిసార్లు అన్పించిందా? చిన్నదే అయినా శక్తివంతమైన యూదా పత్రిక మనకు సహాయపడగలదు. ఆ పత్రిక అనైతికతను నిరోధించమనీ, దైవికంగా ఏర్పాటుచేయబడిన అధికారాన్ని గౌరవించమనీ, దేవుని ప్రేమలో మనం నిలిచివుండాలనీ ఇది మనకు ఉద్బోధిస్తోంది. ఈ సలహాను ఎలా అన్వయించుకోవాలో చూద్దాం.*

*సాతానుపై సాగించే పోరాటంలో తన తోటి క్రైస్తవులందరూ విజయాన్ని సాధించడం లేదన్న విషయాన్ని యూదా గ్రహించగలిగాడు. అత్యవసరమైన పరిస్థితిని మంద ఎదుర్కొంది. భ్రష్టులు “జొరబడి యున్నారు” అని యూదా రాస్తున్నాడు. వీళ్లు వంచనాత్మకంగా అనైతికత్వాన్ని పెంపొందిస్తున్నారు. వీళ్లు “దేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగపరచుచు” తమ క్రియల్ని సమర్థించుకుంటూ వంచనతో తెలివిగా వాదించారు. (యూదా 4) ప్రాచీనకాలపు అజ్ఞేయతావాదుల వలే, బహుశా వాళ్లు ఒకడు ఎంతగా పాపంచేస్తే వాడంతగా దేవుని కృపను పొందుతాడు కాబట్టి పాపాన్ని అధికంగా చేయడం మరింత ప్రయోజనకరమైనదని తర్కించి ఉండవచ్చు! లేకపోతే కృపగల దేవుడు తమను ఎన్నటికీ శిక్షించడనే నిర్ధారణకు బహుశా వాళ్లు వచ్చి ఉంటారు. ఏదియేమైనప్పటికీ, వాళ్ల ఆలోచనా ధోరణి సరియైనదది కాదు.—1 కొరింథీయులు 3:19.*

*గత కాలాల్లో యెహోవా దేవుని తీర్పులను గూర్చిన మూడు ఉదాహరణల్ని అంటే "నమ్మకపోయిన" ఇశ్రాయేలీయులకు వ్యతిరేకంగా; స్త్రీలతో సంబంధం పెట్టుకుని పాపం చేసేందుకు "తమ ప్రధానత్వమును నిలుపుకొన[ని] . . . దేవదూతల"కు వ్యతిరేకంగా; "వ్యభిచారము చేయుచు, పరశరీరానుసారులైన" సొదొమ గొమొఱ్ఱాలకు వ్యతిరేకంగా దేవుడు తీర్చిన తీర్పులను ఎత్తి చెప్పడం ద్వారా వారి దుష్ట తర్కనల్ని యూదా ఖండిస్తున్నాడు. (యూదా 5-7; ఆదికాండము 6:2-4; 19:4-25; సంఖ్యాకాండము 14:35) ప్రతీ సందర్భంలోనూ యెహోవా పాపులపై తిరుగులేని తీర్పును అమలుచేశాడు. అటు తర్వాత, యూదా మరింత విస్తృతమైన ప్రభావాన్ని కల్గివున్న తీర్పును సూచిస్తున్నాడు. ఆయన హనోకు ప్రవచనాన్ని అంటే ప్రేరేపిత లేఖనాల్లో వేరే ఎక్కడా కన్పించని ఓ ప్రకరణాన్ని ఎత్తి చెబుతున్నాడు.* (యూదా 14, 15) భక్తిహీనులందరినీ వారి భక్తిహీన క్రియలతోపాటూ యెహోవా తీర్పుతీర్చబోయే సమయాన్ని గురించి హనోకు ప్రవచించాడు. ఆసక్తికరంగా, హనోకు భూతకాలంలో మాట్లాడాడు, ఎందుకంటే దేవుని తీర్పులు ఎంత ఖచ్చితమైనవంటే, అవి అప్పటికే నెరవేరిపోయినట్లుగా ఆయన భావించాడు. ప్రజలు హనోకునూ, అటు తర్వాత నోవహునూ అపహాస్యంచేసి ఉండొచ్చు గానీ, ఆ అపహాసకులందరూ భూ వ్యాప్తంగా సంభవించిన జలప్రళయంలో కొట్టుకుపోయారు. ఈ దైవిక తీర్పుల్ని గురించి యూదా ఎందుకు రాశాడు? గత తీర్పుల్లో తీర్పుతీర్చబడిన వాళ్ల పాపాల్లాగే తన కాలంలో క్రైస్తవ సంఘాలతో సహవసించిన కొందరు చేసిన పాపాలు నికృష్టమైనవిగానూ, నింద్యార్హమైనవిగానూ ఉన్నాయని ఆయనకు తెలుసు గనుకనే ఆయన రాశాడు.*

కొన్ని ప్రాథమిక ఆధ్యాత్మిక సత్యాల్ని గూర్చి సంఘాలకు జ్ఞాపకం చేయడం అవసరమని యూదా ఆ విధంగా రాస్తున్నాడు. (యూదా 5) వాళ్లు చేస్తున్నవాటిని యెహోవా దేవుడు చూశాడనే విషయాన్ని వాళ్లు మర్చిపోయినట్టు స్పష్టమౌతుంది. అవును, తన సేవకులు తన చట్టాల్ని బాహాటంగా ఉల్లంఘిస్తూ, తమ్మును తాము, ఇతరుల్నీ మలినపర్చుకుంటున్నపుడు ఆయన చూస్తాడు. (సామెతలు 15:3) అలాంటి చర్యలు ఆయన్నెంతగానో నొప్పిస్తాయి. (ఆదికాండము 6:6; కీర్తన 78:40) మానవమాత్రులమైన మనం విశ్వాధిపతి భావాల్ని ప్రభావితం చేయగలమనేది విస్మయాన్ని కల్గించే తలంపే. ఆయన మనల్ని అనుదినమూ గమనిస్తాడు, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు అడుగుజాడల్ని అనుసరించేందుకు మనం చేయగల్గినంతా మనం చేస్తున్నప్పుడు, మన ప్రవర్తన ఆయన హృదయాన్ని సంతోషపరుస్తుంది. కాబట్టి యూదా అలాంటి జ్ఞాపికల్ని దయచేస్తున్నప్పుడు వాటినిబట్టి ఎన్నడూ ఉక్రోషాన్ని ప్రదర్శించక లక్ష్యపెడదాం.—సామెతలు 27:11; 1 పేతురు 2:21. యెహోవా చూడడం మాత్రమేగాక చర్య తీసుకొంటాడు. న్యాయదేవునిగా, ఆయన దుష్టులపైకి శిక్షను తన నిర్ణీత కాలంలో తీసుకొస్తాడు. (1 తిమోతి 5:24) ఆయన తీర్పులు కేవలం గతించిన చరిత్ర మాత్రమేననీ, తాము చేసే దుష్టత్వాన్ని ఆయన పట్టించుకోడనీ తర్కించేవాళ్లు తమను తాము మోసపుచ్చుకుంటున్నారు. నేడు అనైతికతలో ఉన్న వారెవరైనా సరే, వాళ్లు క్రైస్తవ పెద్దల దగ్గరనుండి సహాయాన్ని సత్వరమే అర్థించడం ఎంత ప్రాముఖ్యమో కదా! (యాకోబు 5:14, 15) మన ఆధ్యాత్మిక యుద్ధంలో అనైతికత తీసుకురాగల ముప్పు విషయమై మరింత అప్రమత్తంగా మనమంతా ఉంటాం.

మన మధ్య నుండి వెళ్లగొట్టబడిన వ్యక్తులు అంటే క్షతగాత్రులు ప్రతీ సంవత్సరమూ ఉంటూనే ఉన్నారు, వారిలో అత్యధిక శాతం మంది పశ్చాత్తాపపడకుండా అనైతిక క్రియల్ని చేస్తున్నందుననే వెళ్లగొట్టబడ్డారు. అలాంటి త్రోవలోనికి మనల్ని నడిపించ మొదలుపెట్టే ఏ శోధనలైనా సరే, వాటిని నిరోధించేందుకు దృఢంగా తీర్మానించుకోవాలి.—మత్తయి 26:41 పోల్చండి. దైవికంగా ఏర్పాటు చేయబడిన అధికారం ఎడల గౌరవం కొరవడడమనేది యూదా పేర్కొన్న మరొక సమస్య. ఉదాహరణకు, ఆ దుష్టులు "మహాత్ములను ["మహిమాన్వితులను", NW] దూషించుచు ఉన్నారు" అని 8వ వచనంలో వారిపై నిందమోపుతున్నాడు. ఈ 'మహిమాన్వితులు' ఎవరు? వాళ్లు అపరిపూర్ణ మానవులే అయినా యెహోవా పరిశుద్ధాత్మ ద్వారా వారికి అప్పగించబడిన బాధ్యతలు వాళ్లకుండేవి. ఉదాహరణకు, దేవుని మందను కాసే పని అప్పగించబడిన పెద్దలు సంఘంలో ఉండేవారు. (1 పేతురు 5:2) అపొస్తలుడైన పౌలు వంటి ప్రయాణ పైవిచారణకర్తలు కూడా ఉండేవారు. క్రైస్తవ సంఘమంతటినీ ప్రభావితంచేసే నిర్ణయాల్ని తీసుకొంటూ పరిపాలక సభగా పనిచేసిన పెద్దల సమూహం యెరూషలేములో ఉండేది. (అపొస్తలుల కార్యములు 15:6) సంఘాల్లోని కొందరు అలాంటి పురుషులను దూషిస్తూ, లేక నిందిస్తూ మాట్లాడుతున్న విషయమై యూదా ఎంతగానో కలతచెందాడు. యూదా అలా అమర్యాదపూర్వకంగా మాట్లాడడాన్ని ఖండించడానికి, 11వ వచనంలో మరి మూడు ఉదాహరణలను జ్ఞాపికలుగా ఉల్లేఖిస్తున్నాడు: కయీను, బిలాము, కోరహు.

*కయీను యెహోవా దేవుని ప్రేమపూర్వకమైన సలహాను నిర్లక్ష్యపెట్టి, హత్యచేయాలనే ఉద్దేశంతో కూడిన ద్వేషపూరితమైన తన పనిని ఇష్టపూర్వకంగా వెంబడించాడు. (ఆదికాండము 4:4-8) నిస్సందేహంగా మానవాతీత మూలం నుండి వచ్చిన హెచ్చరికలను బిలాము పలుమార్లు పొందాడు—ఆయన సొంత గాడిద కూడా ఆయనతో మాట్లాడింది ! అయినా బిలాము దేవుని ప్రజలకు వ్యతిరేకంగా కుట్ర పన్నడంలో స్వార్థపూరితంగా ముందుకే సాగాడు. (సంఖ్యాకాండము 22:28, 32-34; ద్వితీయోపదేశకాండము 23:5) కోరహుకు బాధ్యతాయుతమైన స్థానం ఉన్నప్పటికీ, ఆయన దానితో సంతృప్తిచెందలేదు. భూమ్మీద నున్నవారిలో మిక్కిలి సాత్వికుడైన మోషేపై తిరుగుబాటు బావుటాను ఎగరవేశాడు.—సంఖ్యాకాండము 12:3; 16:1-3, 32.*

*బాధ్యతాయుతమైన స్థానాల్లో యెహోవా ఉపయోగిస్తున్న వారిచ్చే సలహాను వినాలనీ, వారిని గౌరవించాలనీ ఈ ఉదాహరణలు మనకెంత స్పష్టంగా బోధిస్తున్నాయో కదా! (హెబ్రీయులు 13:17) నియమించబడిన పెద్దలు కూడా మనలాగే అపరిపూర్ణులే గనుక వారిలో తప్పుల్ని పట్టుకోవడం ఎంతో సలభం. కానీ మనం వారి తప్పుల పైనే మనస్సును లగ్నం చేస్తే, వారికి గౌరవం చూపించే విషయంలో చిన్నచూపు చూస్తే, మనం 'మహిమాన్వితులను దూషిస్తున్నట్టు' కాదా? 10వ వచనంలో NW, "తమకు నిజంగా తెలియని వాటిని గురించి దూషణకరంగా మాట్లాడుతున్న" వాళ్లను గురించి యూదా ప్రస్తావించాడు.*

## 10. అవగాహన ముగింపు.

*మనం స్వార్థానికి లొంగిపోయినప్పుడు, మనం క్రీస్తు సైనికులం కాము; వ్యక్తిగత ఆశల నిమిత్తం పోరాటాన్ని సల్పడంలో మనమెంతో బిజీగా ఉంటాం. దానికి బదులుగా, మనమంతా యేసు మాటలకు అనుగుణంగా జీవిద్దాం: "పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము."—అపొస్తలుల కార్యములు 20:35.*

*'దేవుని ప్రేమలో నిలిచి ఉండండి' అని హృదయాన్ని ఉత్తేజపర్చే సలహాను యూదా తన పత్రిక ముగింపులో ఇస్తున్నాడు. (యూదా 20) క్రైస్తవ యుద్ధాన్ని సాగించేందుకు యెహోవా దేవుని ప్రేమలో నిలిచి ఉండడంతప్ప మనకు మరేది సహాయపడలేదు. ప్రేమ, యెహోవా దేవుని లక్షణాల్లో ప్రధానమైనది. (1 యోహాను 4:8) రోములో ఉన్న క్రైస్తవులకు అపొస్తలుడైన పౌలు ఇలా రాస్తున్నాడు: "మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను." (రోమీయులు 8:38, 39) అయితే, ఆ ప్రేమలో మనమెలా నిలిచి ఉంటాం? యూదా చెప్పిన ప్రకారంగా, మనం తీసుకోగల చర్యల్ని గమనించండి. మన సొంత ఆధ్యాత్మిక కవచం యొక్క పరిస్థితి ఏమిటి? మన "విశ్వాసమను డాలు" అది ఉండాల్సినంత బలంగా ఉందా?*

ఇటీవల గడిచిపోయిన సంవత్సరాల్ని మనమోసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, కూటాలకు హాజరుకావడం తగ్గిపోవడమూ, పరిచర్య కొరకైన ఆసక్తి కోల్పోవడమూ, లేక వ్యక్తిగత పఠనం విషయంలో ఉత్సాహం సన్నగిల్లిపోవడమూ వంటి మందగిల్లే సూచనలను కొన్నింటిని మనం గుర్తిస్తున్నామా? అలాంటి సూచనలు అపాయకరమైనవి ! సత్యమందు మనల్ని మనం కట్టుకునేందుకూ, బలపర్చుకునేందుకూ మనం ఇప్పుడు చర్య తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.—1 తిమోతి 4:15; 2 తిమోతి 4:2; హెబ్రీయులు 10:24, 25. దేవుని ప్రేమలో నిలిచి ఉండడానికి గల రెండవ మార్గం ఏమిటంటే “పరిశుద్ధాత్మలో ప్రార్థన” చేయడమే. (యూదా 20) యెహోవా ఆత్మ ప్రభావం క్రింద, ఆయన ఆత్మ ప్రేరేపిత వాక్యానుసారంగా ప్రార్థించడమని దాని అర్థం. యెహోవా చెంతకు వ్యక్తిగతంగా సమీపించడానికీ, ఆయన ఎడలగల మన భక్తిని వ్యక్తపర్చడానికీ ప్రార్థన అనేదొక ప్రాముఖ్యమైన మాధ్యమం. ఈ అద్భుతకరమైన ఆధిక్యతను మనమెన్నటికీ అలక్ష్యం చేయకూడదు! మనం ప్రార్థించినప్పుడు, మనం పరిశుద్ధాత్మ కోసం అడుగవచ్చు, నిజానికి అడుగుతూ ఉండవచ్చు. (లూకా 11:13) మనకు అందుబాటులో ఉన్న అత్యంత బలమైన శక్తి అదే. అలాంటి సహాయంతో, మనం ఎల్లప్పుడూ దేవుని ప్రేమలో నిలిచి ఉండి, క్రీస్తు సైనికులవలే తాళుకోవచ్చు. మూడవదిగా, కనికరాన్ని ఎడతెగకుండా చూపుతూ ఉండమని యూదా మనకు ఉద్బోధిస్తున్నాడు. (యూదా 22) ఈ విషయంలో ఆయన చూపించిన సొంత మాదిరి విశిష్టమైనది. క్రైస్తవ సంఘంలోనికి చొరబడుతున్న అవినీతి, అనైతికత్వం, భ్రష్టత్వం వంటివాటి విషయంలో ఆయన కలతచెందడం సమంజసమే.

అయినా, ఆయన కనికరం వంటి “మృదువైన” గుణాన్ని చూపించలేనంతగా పరిస్థితులు అపాయకరంగా ఉన్నాయనే దృక్పథాన్ని అలవర్చుకుంటూ భయానికి లోనైపోలేదు. కానీ, సందేహాలతో కొట్టుమిట్టాడుతున్న వారితో దయాపూర్వకంగా తర్కిస్తూ, గంభీరమైన పాపంలో కూరుకుపోబోయే వారిని ‘అగ్నిలోనుండి లాగుతూ’ సాధ్యమైనప్పుడల్లా దయను చూపించడంలో ముందుకుసాగమని ఆయన తన సహోదరులకు ఉద్బోధించాడు. (యూదా 23; గలతీయులు 6:1) ఈ కష్టకాలాల్లో పెద్దల కొరకు ఎంత శ్రేష్ఠమైన ఉద్బోధనో కదా! వాళ్లు కూడా అవసరమైనచోట స్థిరంగా ఉంటూనే, కనికరాన్ని చూపించడానికి ఆధారమున్న ప్రతీచోటా దాన్ని చూపించడానికి కృషి చేస్తారు. అదే విధంగా, మనమంతా ఒకరి ఎడల మరొకరం కనికరాన్ని చూపించాలనుకుంటాం. ఉదాహరణకు, చిన్న చిన్న విషయాలపై ఉక్రోషాన్ని పెంపొందించుకోవడానికి బదులుగా, మన క్షమాగుణంతో మనం ఉదారులంగా ఉండగలం.—కొలొస్సయులు 3:13.

మనం చేసే పోరాటం సులభమైనదేమీ కాదు. యూదా చెబుతున్నట్టుగా అది “గట్టి పోరాటము.” (యూదా 3, NW) మన శత్రువులు శక్తిమంతులు. సాతాను మాత్రమేగాక అతని దుష్ట లోకమూ, మన సొంత అపరిపూర్ణతలూ అన్నీ కలసి మూక్కుమ్మడిగా మనకు వ్యతిరేకంగా మొహరించి ఉన్నాయి. కానీ, మనం విజయాన్ని సాధిస్తామనే విషయంలో సంపూర్ణ నమ్మకాన్ని కలిగి ఉండవచ్చు! ఎందుకు? ఎందుకంటే మనం యెహోవా పక్షాన ఉన్నాం.

యెహోవా "మహిమయు మహాత్మ్యమును ఆధిపత్యమును అధికారమును యుగములకు పూర్వమును ఇప్పుడును సర్వయుగములును" పొందుటకు అర్హుడనే జ్ఞాపికతో యూదా తన పత్రికను ముగిస్తున్నాడు. (యూదా 24) అది భక్తిపూర్వక భయాన్ని కల్గించే తలంపు కాదా? అయితే, ఇదే దేవుడు 'తొట్రిల్లకుండ మిమ్మును కాపాడ'గలడా అనే విషయంలో సంశయమేమైనా ఉందా? (యూదా 24) ఎంతమాత్రమూ లేదు! అనైతికతనూ నిరోధించడంలో, దైవికంగా ఏర్పాటుచేయబడిన అధికారాన్ని గౌరవించడంలో, మనల్ని మనం దేవుని ప్రేమలో ఉంచుకొనడంలో మనలో ప్రతి ఒక్కరమూ ముందుకు కొనసాగాలని నిశ్చయించుకుందాం. ఆ విధంగా, మనమంతా సమష్టిగా మహిమకరమైన విజయాన్ని అనుభవిస్తాం. విధేయత 'ప్రశ్నించదు'. యొప్తా కుమార్తె విధేయత దేవునికి అర్పణముగా మారగలిగింది (న్యాయాధి 11:29-39), మరియ విధేయత లోక రక్షకుని తల్లిని చేసింది (లూకా 1:38). యేసు క్రీస్తు విధేయత లోకానికి రక్షణ నిచ్చింది (రోమా 5:19 ;ఫిలిప్పీ 2:8) నోవహు విధేయత తనకుటుంబాన్ని రక్షించగలిగింది (ఆది 6:22). యోసేపు విధేయత బానిసగా బ్రతకాల్సిన వానిని దేశానికి ప్రధానిని చేసింది (ఆది 39:2; 41:46), యెహోషువ విధేయత ఇశ్రాయేలీయులకు నాయకుని చేసి, వాగ్దాన భూమికి చేర్చింది. (యెహోషువా 11:15). పౌలు విధేయత నీతికిరీటాన్ని సంపాదించగలిగింది. (అపో. కా. 26:19 ; 2 తిమోతికి 4:7,8), పేతురు విధేయత చేపల రాశిని చూచి విస్మయమొందెలా చేసింది. (లూకా 5:5-9) అబ్రాహాము విధేయత విశ్వాసులకు తండ్రిని చేసింది(ఆది 12:4). యుద్ధ వీరులు పొందిన కృప మరియు దైవిక విజయం పొందుదము గాక.